# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వేంపల్లె లో రోడ్డు పనులు ప్రారంభించండి లోపలిపేజీలో


సంపుటి:13 | సంచిక:170 | శనివారం | నవంబర్ 09, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




## 20 మంది పోలీస్ అధికారుల బదిలీ..!

పెద్ద సంఖ్యలో డిఎస్పీలను బదిలీ చేశారు.. ఈ మేరకు డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు.. మొత్తం 20 మంది డిఎస్పీలు స్థాన చలనం కలిగించారు.. అలాగే బదిలీ అయిన వారంతా తక్షణం కొత్త చోటులో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

2



## పోలీసులకు చిక్కిన వర్రా

ఇటీవల అదుపులోకి తీసుకుని నోటీసులు ఇచ్చి వదిలేసిన పోలీసులు

మరో కేసులో అరెస్ట్ చేసేందుకు వెళ్లగా... పరారీ

నేడు మహబూబ్ నగర్ పరిసరాల్లో పోలీసులకు చిక్కిన రవీంద్రారెడ్డి

2



## మూసీని ప్రక్షాళన చేస్తా: రేవంత్ రెడ్డి

మూసి పరివాహక ప్రాంతంలో రెండున్నర కిలోమీటర్లు మూసి పునరుజ్జీవ పాదయాత్ర చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.వరంగా మారాల్సిన మూసీ నది.. శాపంగా మారితే బాగుచేయవద్దా అని రేవంత్ ప్రశ్నించారు. మూసి ప్రక్షాళన ప్రాజెక్టు చేసి తీరుతామని ప్రకటించారు. ముప్పై రోజుల్లో మూసి ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లు ఖరారు అవుతాయన్నారు. కేసీఆర్,కేటీఆర్, హరీష్ దమ్ముంటే మూసి ప్రక్షాళన ప్రాజెక్టు ఆపేందుకు ప్రయత్నించాలని సవాల్ చేశారు.ఎవరు అడ్డుకున్నా బుల్డోజర్లతో తొక్కుకుపోయి పనులు చేయిస్తామన్నారు. ఇవాళ చూపించినది ట్రైలర్ మాత్రమేనని .. వాడపల్లి నుంచి జనవరిలో పాదయాత్ర చేస్తానని ప్రకటించారు.



2

## స్కూటర్ ఎంత ముఖ్యమో ఆమె పరిస్థితి చూస్తే అర్థమవుతోంది

### పోలీసులను అభినందిస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్..!



**చోరీకి గురైన బైకులను రికవరీ చేసిన ఏలూరు పోలీసులు**

**ఓ మహిళకు స్కూటర్ అప్పగింత**

**తన స్కూటర్ ను చూసుకుని కన్నీటిపర్యంతమైన మహిళ**

**తన హృదయం చలించిపోయిందన్న సీఎం చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏలూరు పోలీసులు చోరీకి గురైన బైకులను రికవరీ చేసి, వాటిని సొంతదారులకు అప్పగించారు. గడచిన 3 నెలల కాలంలో దాదాపు 250కి పైగా బైకులను యజమానుల చెంతకు చేర్చారు. ఓ మహిళకు చెందిన స్కూటర్ ను కూడా పోలీసులు రికవరీ చేసి, ఆమెకు అప్పగించారు. ఆ మహిళ తన స్కూటర్ ను చూసి కన్నీటిపర్యంతమైంది.

తీవ్ర భావోద్వేగాలతో తన స్కూటర్ ను తడిమిచూసుకుంది. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తన బిడ్డను ప్రతి రోజూ ఆ స్కూటర్ పైనే ఆసుపత్రికి తీసుకెళ్లేది. ఆ విధంగా ఆ స్కూటర్ ఆమె కుటుంబానికి ఎంతో అవసరం అని ఏపీ పోలీసులు వీడియో పోస్టు చేశారు. ఈ వీడియోపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆ తల్లికి ఆ స్కూటర్ ఎంత అవసరమో తెలిశాక తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. "తలసేమియా జబ్బుతో బాధపడే తన కుమార్తెను ప్రతి రోజూ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఉపయోగపడే ఆ స్కూటర్ చోరీకి గురికావడంతో నీలి అలివేణి అనే ఆ మహిళ తీవ్ర వేదనకు గురైంది.

పోలీసులు రికవరీ చేసిన తన స్కూటర్ ను చూశాక మహిళ ప్రదర్శించిన భావోద్వేగాలను చూస్తే, ఆ స్కూటర్ ఆమెకు ఎంత ముఖ్యమైనదో అర్థమవుతోంది.ఇలాంటి అవసరాల కోసం, ఉపాధి కోసం ఉపయోగపడే బైకులు, స్కూటర్లు చోరీకి గురైనప్పుడు ఆయా కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. అయితే, గత మూడు నెలల్లో పోలీసులు 251 ద్విచక్రవాహనాలను రికవరీ చేసి, 25 మందిని అరెస్ట్ చేశారు. పోలీసులు లేటెస్ట్ టెక్నాలజీని వినియోగించి, ఇలాంటి కేసులను విజయవంతంగా ఛేదిస్తున్నారు. తద్వారా బాధిత కుటుంబాలకు ఊరట కలిగిస్తున్నారు. ఈ సందర్భంగా నేను ఏలూరు పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.



## శ్రీశైలం-విజయవాడ మధ్య సీ ప్లేన్ ట్రయిల్ రన్ సక్సెస్

**నేడు చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం కానున్న సర్వీస్ లు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీలో తొలిసారిగా సీ ప్లేన్ సర్వీస్ లు ప్రారంభం కానున్నాయి.. విజయవాడ నుంచి శ్రీశైలం కు ఈ సర్వీస్ లు నడవనున్నాయి.. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను సర్వీస్ లు సీఎం చంద్రబాబు రేపు శ్రీశైలంలో లాంచనంగా ప్రారంభించనున్నారు.. ఈ నేపథ్యంలో నేడు విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం జలాశయానికి సీప్లేన్ విమానం ట్రైల్ రన్ నిర్వహించారు. విమానం సక్సెస్ ఫుల్ గా ల్యాండైంది. అనంతరం శ్రీశైలం టూరిజం బోటింగ్ జట్టి వద్దకు సీ ప్లేన్ చేరుకుంది. ఎస్డీఆర్ఎఫ్, పోలీసు, టూరిజం, ఎయిర్ ఫోర్స్ అధికారుల సమక్షంలో ట్రయల్ రన్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ చుట్టే భారీ పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. శ్రీశైలం అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాలు జల్లెడ పట్టాయి. శ్రీశైలం రిజర్వాయర్ లో ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసు బలగాలు హై స్పీడ్ ఇంజన్ బోట్లతో రెస్క్యూ టీమ్ అప్రమత్తమైంది. సీఎం శ్రీశైలం పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ .. బాంబు స్క్వాడ్ బృందాలు శ్రీశైలానికి చేరుకున్నాయి. సీఎం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు జెసి విష్ణు చరణ్, ఏఎసెల్ బృంద అధికారులు పర్యవేక్షించారు.

## ప్రజల సమగ్ర డాటా అనుసంధానం ద్వారా మెరుగైన పౌర సేవలు

-అర్హులకే పథకాలు అందేలా ఆర్టీజిఎస్ ఉపయోగ పడాలి

-పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి



-ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

-త్వరలో వాట్సాప్ ద్వారా వంద పౌర సేవలు రివ్యూలో వివరించిన మంత్రి నారా లోకేష్

2

## ప్రతి ధాన్యం గింజ కొంటాం


**17 నుంచి దాన్య సేకరణ**

**అన్ని జిల్లాల్లో వడ్ల కొనుగోళ్ల కేంద్రాలు**

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి,శ్రీకాకుళం:

శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 17వ తేదీ నుండి రైతులు పండించే ధాన్యాన్ని సేకరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ కార్యాలయ సమావేశ చేస్తామన్నారు.ధాన్యం సేకరణ ఒక పద్ధతి, విధానంలో సేకరించాలన్నారు. ఒరిస్సా నుండి ధాన్యం రాకుండా నివారించాలని ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలుగా ధాన్యం సేకరణ సక్రమంగా జరగలేదన్నారు. జిల్లాలో కొన్ని రైస్ మిల్లులను పక్కన పెట్టేవారని, అలాంటి వాటికి తావులేకుండా చూడాలని ఆదేశించారు. ప్రైవేటు ఆర్గనైజేషన్ వారు కొనుగోలు చేస్తే అలాంటి వారు గతంలో వారు ఏ విధంగా సేకరించింది పరిశీలించాలన్నారు. మార్కెటింగ్, పీఏసీఎస్ లు, స్వయం సహాయక సంఘాల ద్వారా సేకరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాలు ఎన్ని ఉండాలో





మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులతో కలసి శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న మూడు, నాలుగు నెలలు ఛాలెంజ్ గా తీసుకొని ప్రతీ ధాన్యం గింజ రైతుల నుండి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధాన్య సేకరణ కేంద్రాలను ఏర్పాటు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ అస్తవ్యస్తంగా ఉండకూడదని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు నిబంధనలు ఎలాంటి నియమ, నిబంధనలు ఉండవన్నారు. రైతులు ఎక్కడ కావాలంటే అక్కడ విక్రయాలు చేసుకోవచ్చని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలుగా ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యాన్ని సేకరించిందో ఆ వివరాలను తెలపాలన్నారు.

మిగతా 2లో

## విజయవాడ వరదలకు కారణం బుడమేరు ఆక్రమణలే : మంత్రి నారాయణ



ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు

నెల్లూరులో జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కీలక కామెంట్స్ చేసారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి 140 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. మొత్తం 8 లక్షల ఎకరాలకి పైగా నీరు అందిస్తాం అని తెలిపారు. అయితే జగన్ ప్రభుత్వ హయాంలో కాలువల్లో పూడిక కూడా తీయలేదు. కానీ బిల్లులు మాత్రం చేసుకున్నారు. ఇప్పుడు డ్రోన్ కెమెరాలతో కాలువలన్నీ చిత్రీకరించమని అధికారులను ఆదేశించాము. జిల్లాలో పలు కాలువలను ఆక్రమించారు అని తెలిపారు.

అయితే కొన్ని రోజుల కిందట విజయవాడలో భారీ వర్దలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ వరదలకు బుడమేరులో జరిగిన ఆక్రమణలే కారణం అని మంత్రి అన్నారు. అందుకే ఆపరేషన్ బుడమేరు చేపట్టమని సీఎం ఆదేశాలిచ్చారు అని పేర్కొన మంత్రి నారాయణ.. జగన్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపై కూడా విచారణ చేపడతాం అని స్పష్టం చేసారు.

## సిడ్నీలో తెలుగు ప్రజలతో సమావేశం అయిన బీజేపీ ఎంపీ పురంధేశ్వరి..!



2

ప్రజాభూమి

## వాట్సాప్ ద్వారా వంద పౌర సేవలు : మంత్రి నారా లోకేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సీఎంకు ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. అలాగే 90 రోజుల్లో విద్యార్థులు క్యూఆర్ కోడ్ ద్వారా తమ విద్యార్హత ధృవీకరణ పత్రాలు పొందేలా కూడా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని వివరించారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమనిబంధనలున్నప్పటికీ అధికారుల్లో చాలా మందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థులను, ఇంటర్వ్యూ లకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపైన ప్రజలు, అధికారులు అందరికీ అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

## మూసీని ప్రక్షాళన చేస్తా: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

సంగెం శివయ్య సాక్షిగా చెబుతున్నానని... మూసీ నది ప్రాజెక్టును తప్పకుండా పూర్తి చేసి తీరుతామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంగెం శివయ్యను దర్శించుకొని తాను సంకల్పం తీసుకున్నానన్నారు. ఈరోజు మూసీ పునరుజ్జీవ యాత్ర సందర్భంగా సీఎం సంగెం నుంచి నాగిరెడ్డిపల్లి వరకు యాత్ర నిర్వహించారు. ధర్మారెడ్డి కాలువ వెంట 2.5 కిలోమీటర్ల యాత్ర చేశారు. సంగెంలో శివుడికి పూజలు చేసి... ఆ తర్వాత పాదయాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో గ్రామస్థులు చెప్పిన సమస్యలను విన్నారు.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మూసీ పరీవాహక ప్రాంతంలో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఇక్కడ పాలు, కూరగాయలు... ఇలా అన్నీ కలుషితమయ్యాయన్నారు. మూసీ నీటితో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ఒకప్పుడు మూసీ నది జీవనదిగా ఉండేదని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో ఓవైపు ఫ్లోరైడ్, మరోవైపు కలుషిత మూసీ ఆందోళన కలిగిస్తోందన్నారు. ఉమ్మడి నల్గొండ ప్రజలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందా? లేదా? అని ప్రశ్నించారు.మూసీ వల్ల హైదరాబాద్ పరిస్థితి అణుబాంబు పడిన ప్రాంతం కంటే దారుణంగా మారిందన్నారు. ఈ అణుబాంబు ఆటంబాంబుగా మారకముందే మనం జాగ్రత్తపడాల్సి ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు దోపిడీ చేసినవారు ఇప్పుడు తనను మూసీ ప్రాజెక్టుతో దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించడం విడ్డూరమన్నారు. తానేమీ డబ్బు కోసం చూడటం లేదన్నారు.ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేసి గంగానదిని ప్రక్షాళన చేశారని గుర్తు చేశారు. గుజరాత్‌లో సబర్మతిని కూడా మోదీ బాగు చేశారన్నారు. కానీ నకిలీ బీజేపీ నేతలు మాత్రం తనను విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ సబర్మతిని బాగు చేసినట్లుగా నేను తెలంగాణ బిడ్డగా మూసీ నదిని ప్రక్షాళన చేయవద్దా? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన చేయకుంటే ఇక తన జీవితం ఎందుకన్నారు. ఈరోజు నా జన్మదినం కాదని... తన జన్మధన్యమైన రోజు అని అన్నారు.మూసీ పునరుజ్జీవం చేస్తుంటే బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవ యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... బుల్డోజర్‌కు అడ్డుపడతామని కొంతమంది చెబుతున్నారని... అలా వచ్చేవారు ఎవరో ముందుకు రావాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుల్డోజర్ ఎక్కిస్తామని.. ఆయనతోనే తొక్కిస్తామని... ఎవరు వస్తారో రావాలన్నారు.ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. తమను ప్రజలే గెలిపించారని... కాబట్టి ఈ ప్రజల కోసం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎవరో ఇస్తే మేం కుర్చీలో కూర్చోలేదు... ప్రజలు గెలిపిస్తే ఈ పదవిలోకి వచ్చామన్నారు.నీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని... మరి నల్గొండలో ఏళ్ళుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంత దుఃఖం రావాలన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు బిల్లా-రంగాల వైపు ఉంటారా? ప్రజల కోసం పని చేస్తున్న తమవైపు ఉంటారా? చర్చ చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలను దోచుకోవడమే తెలుసునని ఆరోపించారు.వాడపల్లి నుంచి పాదయాత్రకు సిద్ధంగా ఉండండి.2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు లక్షలాదిమందితో పాదయాత్ర చేస్తానని ప్రతిపక్షాలు కలిసి రావాలని సవాల్ చేశారు. వాడపల్లి నుంచి పాదయాత్ర చేయాలన్న హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని సీఎం అన్నారు. అందుకే జనవరి మొదటివారంలో తాను చేసే యాత్రకు బిల్లా, రంగాలు రావాలన్నారు.మూసీ ప్రక్షాళన వద్దంటే ప్రజలు వారి నడుంకు రాయి కట్టి నీటిలో ముంచుతారని మండిపడ్డారు. జనవరి మొదటి వారంలో యాత్రకు సిద్ధంగా ఉండాలని హరీశ్ రావు సహా విపక్షాలకు సూచించారు. నేటి యాత్ర ట్రైలర్ మాత్రమేనని... అసలు సినిమా జనవరిలో ఉందన్నారు. నదులను అనుసంధానం చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... విచారణ వాయిదా వేసిన హైకోర్టు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని హైకోర్టుకు తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ విచారణకు అర్హమైనది కాదన్నారు. అనర్హత పిటిషన్లపై సభాపతి సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందే అన్నారు.ఈ సందర్భంగా పలు కోర్టుల తీర్పులను మోహన్ రావు ప్రస్తావించారు. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు.

## ప్రతి ధాన్యం గింజ కొంటాం

మొదటిపేజీ తరువాయి

రైతు పండించిన ప్రతీ గింజ ప్రభుత్వం సేకరిస్తుందని చెప్పారు. రీ సైక్లింగ్ చేయాలన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని చెప్పారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎవరికి ఏ బాధ్యత అప్పగిస్తే ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వాస్తవా లను తెలుసుకొని ముందుకు వెళదామన్నారు. ధాన్యం సేకరణ ఒక ప్రస్టేజిగా తీసు కొని కొనుగోలు చేయాలన్నారు. జిల్లా రైతులు తడి ధాన్యాన్ని తీసుకు రాకూడదని, ధాన్యం తడిగా ఉంటే ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని రైతులను ఆయన కోరారు. ఏ ఒక్క గింజ వదిలి పెట్టమన్నారు. గ్రేడ్ ఎ ప్రమోట్ చేయాలన్నారు. బ్యాంకర్లు గ్యారంటీలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ 17వ తేదీ నాటికి బ్యాంకలన్ని గ్యారంటీలు సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ... ధాన్యం సేకరణ ఈ నెల 17 నుండి సేకరిస్తున్నట్లు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. కస్టోడియన్ ఆఫీసర్లుగా సి.యస్ డీటీలను నియమిస్తామన్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు గొండు శంకర్, నడికుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణ మూర్తి, డి.వెంకటేశ్వర రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాధ స్వామి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్య కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు చిక్కిన వర్రా రవీందర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,కడప:

వైసిపి సామాజిక మాధ్యమ కార్యకర్త, సోషల్ మీడియా సైకోగా పేరొందిన వర్రా రవీందర్ రెడ్డి పోలీసులకు చిక్కాడు.. ఆంధ్ర- తెలంగాణ సరిహద్దులోని మహబూబ్నగర్ పరిసర ప్రాంతాల్లో అతడిని పట్టుకున్నారు. రవీంద్రరెడ్డిని రేపు మీడియా ఎదుట ప్రవేశపెట్టే అవకాశముంది. రెండు రోజుల క్రితం కడప పోలీస్ స్టేషన్ నుంచి అతడు తప్పించుకున్న సంగతి తెలిసిందే. అతడిని పట్టుకునేందుకు 4 ప్రత్యేక బృందాలుగా ఏర్పడిన పోలీసులు హైదరాబాద్, బెంగళూరుతో పాటు కమలాపురం, పులివెందుల ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు.

వర్రా రవీంద్రరెడ్డి సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, జగన్ తల్లి విజయమ్మ, మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె సునీతలపై సోషల్ మీడియాలో అత్యంత హేయంగా, జుగుప్సాకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

ఆయనపై మంగళ గిరి, హైదరాబాద్ లో కేసులు నమోద య్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీసులు అదుపు లోకి తీసుకుని కడప పోలీస్ స్టేషన్కు తరలిం చారు. అనంతరం వర్రా రవీందర్ రెడ్డిని పోలీసు లు వదిలేయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దీనిపై సీఎం చంద్రబాబు, డీజీపీ ద్వారకా తిరుమలరావు తీవ్రంగా స్పందించారు. కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ను కడపకు పంపి ఆయన ఇచ్చిన నివేదిక మేరకు జిల్లా ఎస్పీని బదిలీ చేయడంతో పాటు మరికొన్ని చర్యలకు ఉపక్రమించింది.

పులివెందులకు చెందిన వైకాపా కీలక నేతతో పోలీసులు చేసుకున్న లోపాయికారి ఒప్పందంతో 41-ఏ నోటీసులిచ్చి వదిలేసినట్లు ఆరోపణలున్నాయి. నోటీసులిచ్చి వదిలేసే సమయంలో మరో కేసులో అరెస్టు చేసేందుకు రాజంపేట పోలీసులు కడపకు రాగా, కడప పోలీసులు వారికి అప్పగించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో రవీంద్రరెడ్డి పారిపోయాడు. తాజాగా అతడిని పట్టుకున్నారు పోలీసులు .

## ప్రజల సమగ్ర డాటా అనుసంధానం ద్వారా మెరుగైన పౌర సేవలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో శుక్రవారం రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ)పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు ఆర్టీజీఎస్ ద్వారా చేపడుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టీబీల డాటా లభ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలని అన్నారు. అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి అనుసంధానం చేసి, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను డాటా ద్వారా విశ్లేషించాలన్నారు. ఆర్టీజీఎస్ అనేది ప్రభుత్వానికి ఒక సదుపాయ సాధనంగా, అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సూచించారు. పౌరులు ఇప్పటికి కూడా తమకు కావాల్సిన ప్రాథమికమైన ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, నివాసం, ఆదాయం, విద్యార్హత లాంటి ధృవీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఈ విధానం మారాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని, ఆ దిశగా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల మంది పౌరులకు సంబంధించి డాటా లేదని అధికారులు వివరించారు. ఈ డాటాను సత్వరం సేకరించి అనుసంధానించే చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

రాష్ట్రంలోని అన్ని గృహాలను జీపీఎస్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సీఎంకు ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. అలాగే 90 రోజుల్లో విద్యార్థులు క్యూఆర్ కోడ్ ద్వారా తమ విద్యార్హత ధృవీకరణ పత్రాలు పొందేలా కూడా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని వివరించారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమనిబంధనలున్నప్పటికీ అధికారుల్లో చాలా మందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థులను, ఇంటర్వ్యూ లకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపైన ప్రజలు, అధికారులు అందరికీ అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. డాటా మొత్తం అనుసంధానించడం ద్వారా పాలనలోనూ, పథకాల అమలులోనూ పారదర్శకత పెరుగుతుందని, తద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందని సిఎం అన్నారు. ఈ దిశగా డాటా ఇంటిగ్రేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పని సరి చేసేలా చూడాలని, దానికి అనుగుణంగా ఉన్న సదుపాయాలపై కసరత్తు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదారి పట్టిస్తోంది : మనోహర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-




వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల వరుస అరెస్టుల పై వైసీపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు ప్రభుత్వం కక్షసాధింపునకు పాల్పడుతోంది. దీనిపై హై కోర్టుకు వెళ్తే కోర్టులను కూడా ఈ ప్రభుత్వం తప్పుడు దారి పట్టిస్తోంది అని ఆయన అన్నారు. హెబియస్ కార్పస్ పిటిషన్లు వేస్తే బాధితులు ఆందరినీ వదిలేశామని ప్రభుత్వం చెప్పింది. కానీ కోర్టు కూడా ప్రభుత్వ వాదనలను నమ్మలేదు. పోలీసు స్టేషన్ల సీసీ కెమెరా పుటేజీని కోర్టు ముందు పెట్టమని ఆదేశించింది అని ఆయన తెలిపారు.ఇప్పుడు కోర్టులే ప్రజలను కాపాడుతున్నాయి. తెలంగాణలో ఉన్న వారిపై కూడా కేసులు పెడుతున్న దుస్థితి ఏపీలో ఏర్పడింది. ఎప్పుడో చనిపోయిన వారిపై కూడా కేసులు పెట్టారు. టీడీపీ వారు ఎవరి పేరు చెబితే పోలీసులు వారిపై కేసులు పెడుతున్నారు. సోషల్ మీడియా కార్యకర్తల ఫోన్లను పరిశీలిస్తే వారిని ఎక్కడ నిర్బంధించిందీ తెలుస్తుంది అని మనోహర్ రెడ్డి అన్నారు.

## 20 మంది పోలీస్ అధికారుల బదిలీ..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సవర్ధవంతమైన పాలన అందించేందుకు మరో సంచలనం వైపు అడుగులు వేసింది. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పలు ప్రభుత్వ శాఖల్లో బదిలీలు చేపట్టింది. ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు పలువురు ఉన్నతాధికారులను ఇప్పటికే బదిలీ చేసింది. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా డీఎస్పీలను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. 20 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ ప్రకటన చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గత ప్రభుత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి పోలీస్ శాఖలోని పలువురు అధికారుల అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. అయినా ఇంకా కొంతమంది పోలీస్ అధికారులు వైసీపీ నేతల కు సహకరిస్తున్నారని ఇటీవల మరోసారి ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని స్వయంగా అధికార పార్టీ నేతలు కూడా చెప్పారు. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పలువురు డీఎస్పీలను తాజాగా బదిలీ చేసింది.

## సిడ్నీలో తెలుగు ప్రజలతో సమావేశం అయిన బీజేపీ ఎంపీ పురంధేశ్వరి..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ఆస్ట్రేలియాలోని సిడ్నీలో తెలుగు కమ్యూనిటీతో బీజేపీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమావేశమ య్యారు. కామన్ వెల్త్ సమావేశాల్లో బిజీగా ఉన్నప్పటికీ తెలుగు వారికి సమయం ఇచ్చారు పురంధేశ్వరి. అయితే సమావేశం కోసం వెళ్లిన పురంధేశ్వరికి వారి నుండి అద్భుతమైన స్వాగతం లభించింది. ప్రస్తుతం తాము నివసిస్తున్న దేశాలకు ఆర్థికంగా, రాజకీయంగా సానుకూలంగా సహకరిస్తూ మన దేశం, రాష్ట్రం గర్వపడేలా చేసిన తెలుగు వారు జాతికి గర్వకారణం అని ఆమె పేర్కొంది. అలాగే జననీ జన్మ భూమిశ్చ స్వర్గ దపి గరియసి అంటూ.. మాతృభూమికి సేవ చేయడం కంటే గొప్ప స్వర్గం లేదు. అందుకే వారు నివసించే భూమికి తమ వంతు సహకారం అందించినప్పటికీ, వారు తమ మాతృభూమికి సేవ చేయడం మర్చిపోకూడదని సందర్భోచితంగా పురంధేశ్వరి వారితో మాట్లాడారు. అలాగే ఆస్ట్రేలియాలో తెలుగు వారితో సమావేశం కావడం చాలా సంతోషంగా ఉందని బీజేపీ ఎంపీ అన్నారు.

## రాయలసీమ వెనుకబాటుతనంపై యువతలో చైతన్యం నింపిన పప్పూరు రామాచార్యులు

### అనంతపురానికి ఎనలేని సేవలందించిన గొప్ప వ్యక్తి కొనియాడిన వక్తలు.. ఘనంగా128వ జయంతి

ప్రజాభూమి, అనంతపురము

స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బాగ్ ఒడంబడికలో రాయలసీమకు ప్రాతినిధ్యం వహించిన ప్రముఖుల్లో ఒకరు, ప్రముఖ పత్రిక సంపాదకులు కీర్తిశేషులు పప్పూరు రామాచార్యులు గొప్ప వ్యక్తి అని, తన రచనలతో రాయలసీమ వెనుకబాటుతనంపై యువతలో చైతన్యం కలిగించి ఉద్యమ స్ఫూర్తి నింపారని వక్తలు కొనియాడారు. శుక్రవారం అనంతపురంలోని విశాలాంధ్ర బుక్ హౌస్ లో పప్పూరు రామాచార్యులు 128వ జయంతిని సాహిత్య మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి.రెడ్డి మాట్లాడుతూ, పప్పూరు రామాచార్యులు రాయలసీమ ఉద్దండులలో ఒకరు..ఆయన రచనలు, సంపాదకీయాలు రాయలసీమ వెనుకబాటు తనానికి అద్దం పట్టాయన్నారు.

ఈ క్రమంలో యువతలో చైతన్య నింపడానికి ప్రతి 15 రోజులకోమారు వ్యాసాలు ప్రచురించేవారని, అదేవిధంగా అనంతపురానికి ఆయన ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. జిల్లా జాషువా పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్. నాగలింగయ్య , అనంత సాహితీ ప్రస్థానం వ్యవస్థాపకులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి, విశాలాంధ్ర బుక్ హౌస్ నిర్వాహకులు చెట్ల ప్రవీణ్ మాట్లాడుతూ, 1926 సాధన పత్రిక స్థాపించి ప్రచురించారని, ఆయన సమకాలీన సమాజ పరిస్థితులు, సాంఘిక దురాచారాలపై జాతీయ ఉద్యమం, తదితర అనేక సామాజిక అంశాలపై హాస్య, వ్యంగ్యాత్మక ధోరణిలో 50 పైగా వ్యాసాలు వెలువరించారని గుర్తు చేశారు. అనంతపురంలో గ్రంథాల సేకరణ, గ్రంథాలయం స్థాపనకు విశేష కృషి సల్పిన త్యాగశీలి అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కె. సుబ్బరాయుడు, విజయ భాస్కర్ రెడ్డి, విశాలాంధ్ర నిర్వాహకులు శ్రీనివాసులు, హరీష్, తిమ్మప్ప,అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలు వద్దు మగ పిల్లోడే కావాలి

**కసాయిగా మారిన భర్త**

**భార్యపై కక్షతో బంగారం లాంటి ఇద్దరు ఆడపిల్లల్ని భార్యని వదిలించుకున్న భర్త**

**ప్రజల భూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో వైయస్సార్ గార్డెన్లో ఇద్దరు ఆడపిల్లలతో భార్య భర్త ఇంటి ముందు నిరసన. ఇక వివరాల్లోకి వెళ్తేబిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామానికి చెందిన పెంకే త్రిమూర్తులు సరస్వతి ల పెద్దమ్మాయి సౌమ్యలక్ష్మి తన ఇద్దరు ఆడపిల్లలతో సహా పిఠాపురంలో స్థానిక వైయస్సార్ గార్డెన్స్ లో తన భర్త నివాసం వద్ద తనకి న్యాయం చేయాలి అంట మౌన దీక్షను చేపట్టింది. ఏడు సంవత్సరాల క్రితం రాజమండ్రి కి చెందిన విత్తనా లక్ష్మణరావు మహాలక్ష్మి ల కుమారుడైన అయినా విత్తనాల రామ లక్ష్మణ్ కుమార్ తో తనకు ఇరువురి పెద్దల సమక్షంలో హిందూ వివాహ సాంప్రదాయ ప్రకారం వివాహం జరిగిందని ఇద్దరు ఆడపిల్లలకు జన్మనివ్వడం జరిగిందని గత రెండు సంవత్సరాలుగా మనస్పర్ధలు వల్ల ఆలమూరు కోర్టులో కేసు జరుగుతుంది అని ఈలోపు తన భర్త అయినా రామలక్ష్మణ కుమార్ వేరొక మహిళతో సహజీవనాన్ని చేస్తూ ఈ పిఠాపురంలో స్థానిక వైయస్సార్ గార్డెన్స్ లో నివాసం ఉంటున్నాడని తెలుసుకొని నేడు న్యాయం కోసం తన ఇద్దరు పిల్లలతో మౌన పోరాటానికి దిగానని తనకి న్యాయం చేయాలని ప్రాధేయపడింది. సౌమ్య లక్ష్మి కి స్థానిక జనసేన వీర మహిళ బోలిశెట్టి వెంకట లక్ష్మీ, జిల్లా మహిళా సంఘ సభ్యురాలు సత్య భామ ,పలువురు పెద్దలు ,బంధువులు మద్దతు తెలుపుతూ సౌమ్య లక్ష్మి భర్త విత్తనాల రామ లక్ష్మణ్ కుమార్ ఇంటి వద్దకు చేరుకుని తక్షణమే తనకి తన పిల్లలకి న్యాయం జరిగే వరకూ ఆమెకు అండగా ఉంటామని దయచేసి పోలీసు వారు రామలక్ష్మణ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని సౌమ్య లక్ష్మి కి చిన్నారులకు న్యాయం చేయాలని మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు.

# సహకార సమాఖ్య ఆధ్వర్యంలోఅర్బన్ మార్కెట్ ఏర్పాటు!

**ఉత్పత్తులైన వివిధ వస్తువులు విక్రయం.**

**ప్రజాభూమి, రామచంద్రపురం.**



రామచంద్రపురం పురపాలక సంఘ పరిధిలో మెప్మా విభాగానికి సంబంధించి పట్టణ పరస్పర సహాయ సహకార సమాఖ్య ఆధ్వర్యం లో మున్సిపల్ కార్యాలయం వద్ద అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసారు. ఈమేరకు శుక్రవారం ఈ కార్యక్రమానికి హాజరైన పురపాలకసంఘ కమీషనర్ వి.ఐ.నాయుడు శిబిరాన్ని సందర్శించి ప్రారంభించారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తమ తమ ఉత్పత్తులైన హ్యాండికార్డ్, గృహోపకరణాలు, స్వీట్స్, బట్టలు, ఫ్యాన్సీ సామాన్లు వంటి వివిధ వస్తువులు ప్రదర్శించి విక్రయించారు. కార్యక్రమానికి కమీషనర్ , మున్సిపల్ డి.ఇ. పురపాలకసంఘ సిబ్బంది. మెప్మా సిబ్బంది, ఆర్పిలు ,స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# సదరన్ సర్టిఫికెట్ ఇప్పిస్తానంటూ వికలాంగులకు టోకరా!

**చాక సఖ్యంగా పట్టుకున్న సిబ్బంది సూపర్డెంట్ కి అప్పగింత.**

**దళారులను ఆశ్రయించి మోసపోవద్దు సూపర్డెంట్.**

**ప్రజాభూమి, రామచంద్రపురం**



రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఇప్పిస్తానంటూ వికలాంగులను నమ్మబలికి టోకరా వేసిన వైనం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ అప్రమత్తమవ్వడంతో ఒక వ్యక్తి తచ్చాడుతూ దొరకడంతో ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ కు అప్పగించారు. ఆ వ్యక్తిని ద్రాక్షారామం గ్రామానికి చెందిన రవిగా గుర్తించారు దీంతో సూపర్డెంట్ ప్రవీణ్ ఆ వ్యక్తిని నిలదీయడంతో మొదట ఏవో కుంటి సాకులు చెప్పినా ఎట్టకేలకు నిజాన్నితానే స్వయంగా ఒప్పుకున్నాడు. అంతటితో ఆగకుండా డాక్టర్ ప్రవీణ్ ద్రాక్షారామంలో రవి భార్య ,కుటుంబ సభ్యులను సైతం మరో కోణంలో విచారించగా రవి సదరన్ సర్టిఫికెట్లు ఇప్పింస్తానంటూ వికలాంగులవద్ద వేలాది రూపాయలు తీసుకుంటున్నట్లు అతని బార్య చెప్పిన మాటల్లో స్పష్టమైంది. కాగా విషయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్ళినట్లు సూపర్డెంట్ ప్రవీణ్ ఈ సందర్భంగా తెలియచేశారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయాలంటే సదరన్ సర్టిఫికేట్ కంపల్సరీ కావడంతో పలువురు అర్హత లేని వికలాంగుల సైతం దళారులను ఆశ్రయించడంతో రవి లాంటి వ్యక్తులు కోకలుగా పుట్టుకొస్తే వికలాంగులను మోసం చేయటం జరుగుతుంది అయితే శుక్రవారం దొరికిన రవి మాత్రమే కాదనే ఇలా ఒక ముఠాగా ఏర్పడి అమాయకులైన వికలాంగుల దగ్గర వేలాది రూపాయలు గుంజుతున్నట్లు తెలిసింది .దీనిపై కూడా పోలీసులు సైతం విచారణ చేస్తున్నారు.

**దళారుల నమ్మి మోసపోవద్దు సూపర్డెంట్ ప్రవీణ్.**

వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఇప్పిస్తానంటూ నమ్మబలికిన దళారులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఒక అపరిచిత వ్యక్తి ఏరియా ఆసుపత్రిలో దొరికిన సంఘటనపై ఆయన స్పందిస్తూ ఎప్పుడూ ఏ ఆస్పత్రిలోనూ సదరన్ సర్టిఫికెట్ కోసం డబ్బులు వసూలు చేయరని సర్టిఫికెట్ కావలసిన వికలాంగులు నేరుగా ఆసుపత్రికి వచ్చి సంబంధిత డాక్టర్ వద్ద పరీక్షలు చేయించుకుంటే అర్హులైన వికలాంగులకు ఆ రోజే సర్టిఫికెట్ మంజూరు చేస్తారని డాక్టర్ ప్రవీణ్ తెలిపారు.

# తెలుగు దేశం సభ్యత్వం స్వీకరించిన యనమల

**తెలుగు తమ్ముళ్ల ఆనంద హేళ**

**ప్రజాభూమి,తుని**

యనమల రామకృష్ణుడు తెలుగు దేశం పార్టీ సిద్ధాంతకర్త.పార్టీ అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా అన్నీ తానై ముందుండి పార్టీ యంత్రాంగాన్ని నడిపించే అగ్రజులు యనమల రామకృష్ణుడు.1982లోఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం దేశం పార్టీలో సాధారణ సభ్యత్వం స్వకరించిన యనమల ఆపార్టీలో వెనుదిరగని రాజకీయ యోధుడు.పార్టీ ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొంది. వాటిన్నంటినిఅధిగమించి పార్టీకి జవసత్వాలు అందించడంవెనుక యనమల వ్యూహాలు అన్నీఇన్నీ కావు.పార్టీయే ఆయన ధ్యాస,శ్వాస.పార్టీలో ఎత్తు పల్లాలు ఎరిగిన రాజకీయ ఉద్దండుడు అంటుఃటారూ తెలుగు దేశం సీనియర్లు.ఆటు పోట్లు ఎదురయినా ఎంతో ఓర్పు సహనం కలిగిన యనమలను అప్పుడు ఇప్పుడూ తెలుగు దేశం పార్టీ అగ్రతాంబూలమే ఇస్తూ వచ్చింది.మహా వ్యూహ కర్తగా పేరొందిన యనమల,, చంద్రబాబు తీసుకునే కీలక నిర్ణయాల్లో ముద్ర ఉండక తప్పదు.అంతెందుకు ప్రభుత్వం లోనూ పార్టీలో యువతకు ప్రాధాన్యత ఉండాలని గళమెత్తిన యనమల ఈసారి తనకు తానే కేబినెట్ కు దూరంగా నిలిచి పార్టీకి ఆదర్శంగా నిలిచారు.ఈరాజకీయదురంధరుడు పార్టీ సభ్యత్వాన్నిమరో సారి స్వీకరించారు.

# 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి!

**రామచంద్రపురం ఎంపీడీవోకి వినతిపత్రం.**

**ప్రజాభూమి ,రామచంద్రపురం**



104 ఉద్యోగుల సమస్యలు తోపాటు డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రామచంద్రపురం మండలం ఎంపీడీవో కె.పద్మజ్యోతికి కోనసీమ జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్, డ్రైవర్ కె. శ్రీనివాసరావు తమ డిమాండ్ల తో కూడిన వినతిపత్రం అందజేసారు . ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా జీతాలు రావట్లేదు కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందని ఈసంధర్భంగా వాపోయారు .2020 తర్వాత విధుల్లోకి చేరిన డ్రైవర్ ,డీఈఓ లకు జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని,104 వైద్య సేవలు ప్రభుత్వమే పిహెచ్సిల ద్వారా నిర్వహించడం వలన కేవలం 50 వేల రూపాయలు ఖర్చుతో నిర్వహించి ప్రజల ధనము వృధా కాకుండా చేయాలని అరవిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలి అలాగే 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ ఇష్టం ప్రకారం జీతాలు వేయాలి డీఎస్సీద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టు ఉద్యోగుల కు ఇవ్వాలని కోరారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా ప్రమాణం చేసిన జ్యోతుల నెహ్రూ

**ప్రజాభూమి,జగ్గంపేట**



కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ఉచిత భోజనశాలను సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించి స్వయంగా భక్తులను భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.

# నావిగేటింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సెమినార్

**ప్రజాభూమిగండేపల్లి**




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగం అన్‌లాకింగ్ గ్లోబల్ ఆపర్చునిటీస్ నావిగేటింగ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే పేరుతో సెమినార్‌ను నిర్వహించింది. ఈ ఈవెంట్ విద్యార్థులకు విదేశాలలో విద్యను అభ్యసించడం పై సమగ్ర మార్గనిర్దేశం చేయడం, అవసరమైన దశలు మరియు అందుబాటులో ఉన్న అవకాశాలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సెషన్‌లో నిపుణులైన రిసోర్స్ పర్సన్‌లు ఐఎఫ్ఎస్ కన్సల్టెంట్స్ యొక్క సీఈఓ ఎస్ రామరాజు, ఐఎఫ్ఎస్ కన్సల్టెంట్స్ కమలాకర్ రావు మార్కెటింగ్ మేనేజర్లు ఉన్నారు. రామరాజు ప్రక్రియలు మరియు ముందస్తు అవసరాలపై విలువైన సమాచారం విద్యార్థుల తో పంచుకున్నారు. అంతర్జాతీయ సంస్థ లలో ఉన్నత విద్య,బ్యాంకు రుణాలు మరియు ఉన్నత విద్య కోసం వివిధ ప్రభుత్వ పథకాలు గురించి తెలిపారు.

# ప్రగతి లో విద్యార్థుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

**స్టైడ్స్ 2025 పోస్టర్ ఆవిష్కరణ**

**ప్రజాభూమి,గండేపల్లి**



గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రగతి టెక్నికల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక సదస్సు "ఫ్రైడ్స్ 2025 పోస్టర్'ను కళాశాల చైర్మన్ డా పి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సాంకేతిక సదస్సును 2025 జనవరి 8, 9 మరియు 10 తేదీలలో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో సాంకేతిక సరిహద్దులను అన్వేషించడం స్టైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని విద్యార్థినీ,విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని తమ ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని ఇతర విద్యార్థులతో పంచుకుంటూ, మరింత పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం వి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, కె సత్యనారాయణ,జి నరేష్, స్రైడ్స్ 2025 కన్వీనర్ ఎ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి గణన పై సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు.

**ప్రజాభూమి గండేపల్లి**



మండల కేంద్రమైన గండేపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సుమారు 150 మంది సచివాలయం సిబ్బందికి రెండు విడతలగా శిక్షణా తరగతులు నిర్వహించారు, గ్రామ సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి, మండలం నుండి ఇద్దరు సచివాలయం సిబ్బందికి కాకినాడలో శిక్షణ ఇచ్చి వారి ద్వారా మిగిలిన వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు, వీరికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా స్కిల్ సెన్సస్ యాప్ లో ఏవిధంగా సర్వే నిర్వహించాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో తెలుసుకున్న భవిష్యత్తులో సర్వే నిర్వహించడానికి అనేక విధాలుగా అవసరం అవుతుందనీ, శ్రద్ధగా తెలుసుకోవాలనీ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల స్కిల్ సెన్సెస్ ఇంచార్జ్ రాజీవ్, ఏవో చందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందికి రివ్యూ సమావేశం

**ప్రజాభూమి,గండేపల్లి**



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంనకు సంబందించి ఉపాధిహామి సిబ్బందికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాతి బొజ్జి ఆద్వర్యములో రివ్యూ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో లేబర్ రిపోర్ట్ ఇంప్రూవ్మెంట్,100 రోజుల పనిదినాల కల్పన , హౌసింగ్ 90 రోజుల పనిదినాలు కల్పన, సిసి రోడ్లు,పశువుల షెడ్స్ యాప్ లు అప్లోడ్ చేయడము, ఇంకుడు గుంతలు గురించి సమీక్ష నిర్వహించారు. మండల ప్రగతిని మెరుగు పరచ వలసినదిగా తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రరావు, ఏపీవో ఆర్ గంగాభవానీ, టెక్నికల్ అసిస్టెంట్ లు, సీవోలు,ఫీల్డ్ అసిస్టెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన

**సీఐ .వై ఆర్ కె శ్రీనివాస్**

**ప్రజాభూమి,గండేపల్లి**



గండేపల్లి మండలం నీలాద్రీరావుపేట గ్రామంలో గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ యువి శివ నాగబాబు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామంలోని ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున గ్రామస్తులంతా రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. బైక్ పై ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదన్నారు. పరిమితికి మించి వాహనాలు వేగంగా నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి క్షుణ్ణంగా గ్రామస్తులకు వివరించారు. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్క విద్యార్థి, స్టాఫ్ మరియు వారి కుటంబ సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని సూచించారు.

# విధ్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

**ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు**

**ప్రజాభూమి,శంఖవరం**



విధ్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం కూడా అంతే ముఖ్యమని ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు అన్నారు. శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో గల సీతారామ డిగ్రీ కళాశాలలో అన్నవరం ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో విధ్యార్థులకు ప్రభుత్వ చట్టాలు, నియమ, నిబంధనలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ విధ్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరం కావాలని, చదువుపై శ్రద్ధ వహించడం ద్వారా మంచి ఉజ్వల భవిష్యత్తును అందుకోవచ్చన్నారు. ప్రేమలు పేరిట ఆకర్షణలకు గురై విలువైన తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాద సమయాల్లో అధైర్య పడకుండా ధైర్యంతో ముందుకు సాగాలని, అవసరమైన సమయాల్లో ఇతరులకు సహాయ పడాలని సూచించారు. ప్రభుత్వం దిశ, ఫోక్స్ వంటి చట్టాలను రూపొందించడం ద్వారా మహిళలపై అరాచకానికి పాల్పడే నేరస్తులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్‌వీరబాబు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ అధికారి మొగిలి అక్కారావు, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, చక్రవర్తి, విధ్యార్థులు పాల్గొన్నారు.

# రంగవల్లి నగర్ అగ్ని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి.

**కర్నాకుల**

**ప్రజాభూమి,జగ్గంపేట**



జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో భద్రాసి శివ అనే రోజువారి కూలీ ఇల్లు రాత్రి ఒంటిగంట సమయంలో విద్యుత్ సార్క్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాలిపోయిన ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ భద్రాసి శివ నిన్న రాత్రి తన పిల్లలకు అనారోగ్యంగా ఉండడంతో ఆస్పత్రికి తీసుకువెళ్ళిన సందర్భంలో, రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో విద్యుత్ సార్క్ సర్క్యూట్ వలన తన ఇల్లు కాలి బూడిద అయిందని అన్నారు. చుట్టుప్రక్కల వారు నిద్రలేచే సమయానికి ఉవ్వెత్తున మంటలు ఎగిసిపడ్డాయని స్థానికులు ఆర్పే ప్రయత్నం చేసిన మొత్తం ఖాళీ బూడిదైందన్నారు. బాధితుడు రెక్క ఆడితేనేగాని డొక్కాడని పరిస్థితని, రోజు కూలీ చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటాడని అన్నారు. దగ్ధమైన పాకలో పక్కింటి ఆంధ్ర అనే వ్యక్తి బైకు కూడా దగ్ధమైందన్నారు. బాధితుడు రూపాయి రూపాయి కూడా పెట్టి పిల్లల చదువుల కై దాచుకున్న లక్ష రూపాయల నగదు,ఫ్రిడ్జ్, మంచం, డ్రెస్సింగ్ టేబుల్ వంటి విలువైన సామాగ్రి, వంట సామాన్లు మొత్తం కాలిపోయాయి అన్నారు. సర్వం కోల్పోయి బాధితులు రోడ్డున పడి లబో,దిబోమని రోధిస్తున్నాడన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గారు,ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, పక్కా ఇల్లు నిర్మించు కొనుటకు ఆర్థిక సహకారం అందించాలని, దగ్ధమైన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, బి సురేష్, జాను, డాన్ శ్రీను, సోమరాజు, అర్జున్ , ఆంధ్ర తదితరులు పాల్గొన్నారు.

# మురుగు డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు !

**సమస్యకు తాత్కాలిక పరిష్కారం.**

**ప్రజాభూమి ,రామచంద్రపురం.**



రామచంద్రపురం మండలం ద్రాక్షారామం,అన్నయ్య పేట గ్రామపంచాయతీల పరిదిలో గల శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న రంగోలి హొటల్ వద్ద నుండి విజయ టాకీస్ (గంటాంబికా దేవి గుడి) వరకు ఉన్న మురుగు డ్రైన్లో సిల్ట్ తొలగించి తాత్కాలికంగా సమస్యను రెండు పంచాయతీల సర్పంచులు పరిష్కరించారు. దీంతో ఆ ఏరియా రెండు గ్రామ పంచాయతీలకు చెంది ఉండటం కారణంగా ఈ మురికి కాలువలో ఉన్న సిల్ట్ ను తొలగించు పనిని దానికి సంబంధించిన కార్మికులకు అప్పగించి గత నాలుగైదు రోజులుగా పని చేయించారు . దీంతో ఎంతో కాలంగా పరిష్కారం కాని ఈ సమస్య ప్రస్తుతం తాత్కాలికంగా పరిష్కరించారు. వర్షాకాలంలో ఈ మురికి కాలువ వలన మార్కెట్ అంతా మురికిమయంతో



బురదగా తయారయ్యేది . ఈ పని పూర్తి చేయడం వలన మార్కెట్ కు వచ్చే కొనుగోలుదారులకు వ్యాపారస్తులకు సమస్య తీరటంతో , ఈ పనిని దగ్గరుండి పర్యవేక్షించిన ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, అన్నయ్య పేట సర్పంచ్ పెమ్మిరెడ్డి నాగేశ్వరరావు (దొరబాబు ) లను రెండు గ్రామాల పాలకవర్గాలను మార్కెట్లోని వ్యాపారస్తులు గ్రామ ప్రజలు వీరిని అభినందించారు. అదేవిధంగా ఈ మురికి కాలువ పైన నిర్మించిన ఆక్రమణలను తొలగించడం ద్వారా సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఈ సందర్భంగా అందరూ తమ అభిప్రాయాన్ని తెలియజేసారు.

# ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ లో అతిథి ఉపన్యాసం

**ప్రజాభూమి,గండేపల్లి**

గండేపల్లి మండలం సూరంపాలెం లోని స్థానిక ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ లో మేనేజ్మెంట్ విభాగంలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్దులకు సాంకేతిక అంతరాయం మరియు ఆర్టిఫిసియల్ ఇంటిలిజెంట్ (కృత్రిమ మేధా) యుగంలో మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌ల కోసం కెరీర్ ప్లానింగ్"అనే అంశంపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హైదరాబాద్ కు చెందిన సినర్జీ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి బి రమేష్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి పాల్గొన్నారు. ఈ ఉపన్యాసం లో భాగంగా ప్రముఖ కంపెనీలు అన్నియు కూడా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా వ్యాపార సంస్థలు అన్ని కూడా లాభాలను గణనీయంగా ఆర్జిస్తున్నాయని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఏఐ మరియు దాని ప్రభావం




నిర్వహణ పాత్రలు మరియు డిజిటల్ ఎరాలో బలమైన పర్సనల్ బ్రాండ్‌ను పెంచడం అలాగే ఏ ఐ యుగంలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ మరియు ఇంట్రాప్రెయూర్‌షిప్ వంటి అంశాల పైన అతిథి కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ విజయ భార్గవి మాట్లాడుతూ విద్యారులు కష్టపడి చదవడం ద్వారా వారు ఎంచుకున్న రంగాల్లో విజేతలుగా నిలువవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న ఆధునిక పోటీ ప్రపంచంలో మేనేజ్మెంట్ విద్య లో నూతన పద్ధతులను విద్యార్థులు త్వరితగతిని జ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా వారు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదని తెలిపారు.

ప్రజాభూమి



# ప్రమాదాలను నివారించడానికి చర్యలు చేపట్టండి

**కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ కు విజ్ఞప్తి చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు**



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ రహదారి పరిధిలో సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, కల్వర్టు పనులు చేపట్టాలని కేంద్ర రోడ్లు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరుకు వెళ్లే ఎన్ హెచ్-216 హెచ్ రహదారిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఫ్లై-ఓవర్ నిర్మాణం చేపట్టాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఎన్హెచ్ 216 హెచ్ రహదారిలో 70.465 కి.మీ వద్ద ఉన్న కల్వర్టుకు వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల వంటలు ముంపునకు గురై , నేల కోతకు గురవుతుందని, కల్వర్టు నిర్మాణంపై మొదటి నుంచి రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరో కల్వర్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు 70.465 కి.మీ వద్ద ఉన్న కల్వర్టును 70.385 వద్ద ఉన్న కల్వర్టు ద్వారా వరద నీటి ప్రవాహాన్ని మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మచిలీపట్నం ఓడరేవుకు కార్గో రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తుక్కులూరు (కి.మీ. రాయి నెం.69) నుంచి నూజివీడు మున్సిపల్ ఏరియా చివరి (కి.మీ. రాయి నెం.75) వరకు ఇరువైపులా 6 కి.మీ సర్వీస్ రోడ్డు కనెక్టివిటీ, నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరు కూడలి వరకు ఫ్లైఓవర్ నిర్మాణం తుక్కులూరు వద్ద నుంచి హనుమాన్ జంక్షన్ మీదుగా నూజివీడు ఎన్హెచ్ 216 రహదారికి 69 కి.మీ వరకు మరో ఫ్లైఓవర్ నిర్మాణం వంటి ప్రతిపాదిత పనులకు సంబంధించిన అంచనాలు సిద్ధం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365 బీ బీప్రాజెక్ట్ హైవే అలైన్‌మెంట్‌ను కన్నాపురం ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, కాబట్టి పాత అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని, ప్రతిపాదిత జాతీయ రహదారిని కన్నాపురం నుంచి వెళ్లేలా అనుమతించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఆక్వా రైతులు చేపల ఎగుమతులు, చేపలకు వేసే దాణా రవాణాకు భారీ వాహనాల రద్దీ దృష్ట్యా కైకలూరు నియోజకవర్గంలోని వడ్లమన్నాడు- పెదలంక వయా గురువాయుపాలెం, సంతోషపురం, భాస్కరావుపేట, పెదలంక రహదారి, ఎస్ హెచ్-304, ఎస్ హెచ్-231 పరిధిలోని వడలి- తాడినాద, భీమవరం- గుడివాడ, కైకలూరు- కలిదిండి రహదారుల విస్తరణ, అభివృద్ధికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.289.00 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నూజివీడు, చింతలపూడి, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో శిధిలావస్థకు చేరి దెబ్బతిన్న రహదారుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సింగిల్ లేన్ రహదారిని డబుల్ లేన్‌గా 7 మీటర్లు అభివృద్ధి చేయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో రవికంపాడు, చింతలపూడి, దిగవల్లి- వలసపల్లి రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వ పథకం సిఆర్ఐఎఫ్ - కేంద్ర రహదారి మరియు మౌలిక సదుపాయాల నిధి) నిధులు రూ.101 కోట్లు మంజూరు చేసి, భారీ వాహనాల రాకపోకల వల్ల అంతరాయం లేకుండా ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరారు.తాను చేసిన విజ్ఞప్తులకు కేంద్ర రోడ్లు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమా శంకర్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# అగ్నిప్రమాద బాధితులకు వస్తువులు వితరణ

**ప్రజాభూమి,జీలుగుమిల్లి**



చంద్రమ్మ కాలనీ గ్రామంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పరామర్శించడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.శ్రీరాములు దొర బట్టలు, దుప్పట్లు, వంట సామాగ్రి అందజేశారు. జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ కే. ప్రసాద్ ఐదు లీటర్ల వంటనూనె సింగిల్ కాట్ ఫోల్డింగ్ మంచం అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ నాగమణి, హెచ్ వీ నాగరత్నం, ఆదిలక్ష్మి ఏఎన్ఎం జి సుబ్బలక్ష్మి ,స్వరాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్త లు రాజ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాడుదాం.

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ధర్మల సురేష్.**

**ప్రజాభూమి,బుట్టాయగూడెం.**



పీడిత, తాడిత ప్రజల కోసం జరిగే పోరు బాటలో అమరులైన విప్లవ వీరుల ఆశయ సాధన కోసం పోరాడుదామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ధర్మల సురేష్ పిలుపునిచ్చారు. ఆ పార్టీ అమరవీరుల సంస్మరణ సభ వారోత్సవాలు సందర్భంగా మండలంలోని గురుగుమిల్లిలో శుక్రవారం అమరవీరుల సంస్మరణ సభ గ్రామ నాయకులు కాకడ కన్నారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ,ఆదివాసి గిరిజన ప్రజలను తీవ్ర మోసం చేస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలను, హక్కులను కాల రాస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మెగా డీఎస్సీ ని ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ మూడును పునరుద్ధరించి, చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు, కారం రాఘవ, ఎస్ రామ్మోహన్ లు మాట్లాడుతూ సమాజంలో ప్రజల అసమనతలు పోవాలంటే పోరాటాలు నిర్వహించాలని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ నే , దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా కూడా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో భూమి సమస్య పరిష్కారం కావాలంటే ఉద్యమాలే శరణ్యమని అన్నారు.ఈ సభలో పి వై ఎల్ డివిజన్ అధ్యక్షులు కెచ్చేల పోతిరెడ్డి ., తగరం బాబూరావు లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి యువతను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఆదివాసి చట్టాలను నీరుగారిస్తున్నారని అన్నారు. 1/70 చట్టం, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఆదివాసి ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని అన్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాడినప్పుడే అమరవీరుల ఆశయాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. పాలకవర్గ పార్టీలు ప్రజా వ్యతిరేకమైన విధానాలు తీసుకువచ్చి ప్రజలను తీవ్ర అగాధంలోకి నెట్టివేస్తున్నాయని అన్నారు . అలాంటి పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండి విప్లవ పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవాలని వారు అన్నారు నేడు న్యూ డెమోక్రసీ అమరవీరుల సంస్మరణ సభలలో అమరులను తలుచుకొని భవిష్యత్ ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతర్వేది గూడెం ఎంపీటీసీ కొవ్వాసు గోవిందరాజు, అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, మాజీ సర్పంచ్ పట్ల చిన్నన్న, వడ్లమూడి వెంకటేశ్వరరావు, కొమరం నాగార్జున, కొండలరావు, శ్రీను, ప్రతాప్, సోమరాజు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు వృధాకారాదు

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా**

**ప్రజాభూమి, వేలేరుపాడు**




పేద ప్రజల భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం జరిగిన పోరాటాలలో అమరులైన వారి త్యాగాలు వృధా కారాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నేతలుఅన్నారు. మండలంలోని రామవరంలో కామ్రేడ్ మడకం పెద్ద ముత్తన్న సంతాప సభ పార్టీ జిల్లా నాయకులు గడ్డల ముత్యాలరావు అధ్యక్షతన నిర్వహించారు. సభకు ముందు అమరవీరుల స్థూపం వద్ద పార్టీ జెండాను మండల నాయకుడు నాగేశ్వరావు ఎగరవేశారు బంధువులు కుటుంబ సభ్యులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు .అనంతరం జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నక్సల్బరీ పోరాటం నుండి నేడు గోదావరి లోయ పోరాటం వరకు ఎందరో వీరులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఈ సమాజం మార్పు చెందాలని మనిషిని మనిషిని దోచే ఈ వ్యవస్థ మారాలని బాబూలాల్ విశ్వకర్మ, కోరన్న, మంగన్నలు, తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మలు గోదావరి లోయ పోరాటంలో రామ నరసయ్య, దొరన్న, ఎల్లన్న, ధర్మన్న, రాయల సుభాష్ చంద్రబోస్ ఏనుగు అప్పయ్య కాచినపల్లి అమరవీరులు బయ్యారపు అమరవీరులు తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఒక వీరుని మరణం హిమాలయాల కంటే ఎత్తైనదని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని విస్మరించారని విమర్శించారు. ఈ సభలో సత్యవతి, కట్ట ముత్యాలరావు, కరటం వీరాస్వామి, కటం ముత్యాలరావు, చందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే యూనియన్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**ప్రజాభూమి,సామర్లకోట**



సామర్లకోట బ్రాంచ్ రైల్వే యూనియన్ సంఘాల ఎన్నికలు డిసెంబర్ 4,5 తేదీలలో జరగనున్న క్రమంలో సామర్లకోట రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారానికి సామర్లకోటలో శ్రీకారం చుట్టారు. సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలో ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా స్థానిక స్టేషన్ నుంచి ప్రచారాలు ప్రారంభిస్తున్నట్టు యూనియన్ కార్యదర్శి ఎం రమేష్ చెప్పారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన సంఘ్ నాయకులను ఈసందర్భంగా పూలమాలాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జి గణేశ్వరరావు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ వై ఎన్ బాబులు అభ్యర్థుల తరపున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వివేకానందుడి మాటలు తరతరాలకు స్ఫూర్తి మంత్రాలు.. సమాజానికి నూతనోత్తేజం నింపే ఆణిముత్యాలు

**మధ్యాంధ్ర శ్రీ రామకృష్ణ - వివేకానంద భావ ప్రచార పరిషత్ 5వ భక్తి సమ్మేళనం లో వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం/నిడదవోలు:**

వివేకానందుని ప్రసంగాలు, రామకృష్ణ పరమహంస జీవన విధానం బాల్య దశలోనే చదివితే, ఆకలింపు చేసుకుంటే భవిష్యత్తు జీవితం బంగారం మయం అవుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం 09:30 గంటలకు నిడదవోలు పట్టణం లోని ఆడిటోరియం నందు "మధ్యాంధ్ర శ్రీ రామకృష్ణ - వివేకానంద భావ ప్రచార పరిషత్ 5వ భక్తి సమ్మేళనం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజల మధ్యలోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు... గంజాయ్ మత్తులో కొందరు యువత నిర్వీర్యం అయిపోతుందని, భావి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.. సరైన సమయంలో, సరైన వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు రామకృష్ణ -వివేకానంద భావ ప్రచార పరిషత్ ను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.. ప్రస్తుత సమాజ పరిస్థితులు పెడ ధోరణిలో వెళుతున్న తరుణంలో కొందరు యువత సోషల్ మీడియాను రకరకాలుగా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు అవుతున్నారన్నారు. ప్రస్తుత సమాజం ఉన్న పరిస్థితుల్లో రామకృష్ణ పరమహంస వ్యాఖ్యలు, వివేకానందుడి ఆలోచనలు మళ్లీ సమాజాన్ని మంచి మార్గం వైపు తీసుకువెళ్తాయని ఆశిస్తున్నానన్నారు.. కాలాలు మారినా, తరాలు మారినా వివేకానందుడి మాటలు సజీవంగా ఉంటాయన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, తత్త్వచింతనను, గొప్పతనాన్ని, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన ధీశాలి స్వామి వివేకానందుడనీ.. ఆయన మాటలు సమకాలిన సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నాయన్న మంత్రి దుర్గేష్ యువతకు స్ఫూర్తిగా, మార్గ నిర్దేశకుడుగా నిలిచిన స్వామి వివేకానంద పుట్టినరోజుని జాతీయ యువజన దినోత్సవం గా ప్రతి ఏటా జనవరి 12న జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు..

వివేకానందుని వ్యాఖ్యలు, ప్రవచనాలకు పునరంకితమవుతామని చాటి చెప్పేందుకు జాతీయ యువకుల దినోత్సవంగా జరుపుతున్నామన్నారు.. వివేకానందుడి బోధనలు యువతకు స్ఫూర్తినిస్తాయన్నారు.. ఆయన ప్రసంగాలు ఈ యువకుల్లో చైతన్యాన్ని రగిలిస్తాయన్నారు..అదే విధంగా ఆధ్యాత్మిక భావనలను, ఆచరణాత్మకతను అక్షరాల ఆచరించి చూపిన రామకృష్ణ పరమహంస, వివేకానందుడు చరిత్రను ఈ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థి చదవాలని సూచించారు.. కాలక్రమంలో పుస్తక పఠనం తగ్గుతున్న నేపథ్యంలో విజ్ఞానం కూడా క్రమక్రమంగా తగ్గుతుందన్న అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తం చేశారు.. వివేకానందుడి చరిత్రను చదవడం ద్వారా వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుందన్నారు.. ఈ తరహా కార్యక్రమాలు త్వరలో పలాసలో, రాయలసీమలో చేస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విరివిగా చేయడం వల్ల యువతను మంచి మార్గంలో నడిపించేందుకు అవకాశం కలుగుతుంది అన్నారు.. ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.. సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టడంలోనే మన గొప్పదనం తెలుస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు..అలాంటి శాఖకు మంత్రిగా తాను వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వివేకానందుడి, రామకృష్ణ పరమహంస జీవన విధానాలను పాఠ్యపుస్తకంలో పాఠ్యాంశాలుగా రూపొందించారన్నారు.. వాటన్నిటిని పఠించడం ద్వారా సమాజాన్ని మనల్ని పునీతులు చేసుకోవాలని తెలిపారు..



# జి ఓ నెం 03కు చట్టభద్రత కల్పించాలి

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**



ఏపి షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు నూరుశాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించి ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆదివాసీ నిరుద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ సూచించారు. శుక్రవారం మండలం లోని బర్రింకలపాడు పోలవరం శాసన సభ్యులు నివాసం లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు ఆదివాసీ నిరుద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ బృందం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పాడేరు సభలో ప్రకటించిన హామీని తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మెగా డి ఎస్ సి లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని అన్నారు.5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తున్న జి.ఓ నెంబర్ 3 పై సుప్రీంకోర్టు తీర్పుకు ప్రత్యామ్నాయంగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రత భావం,ఆందోళన కలిగిస్తోందన్నారు.గిరిజన గురకులం నిబంధనలకు విరుద్ధంగా గిరిజన గురుకులం విద్యా సంస్థలలో వున్న ఖాళీ పోస్టులను నోటిఫికేషన్లో పేర్కొన్నారన్నారు.రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు భద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొనబడిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్ (1)ఐ2) ప్రకారం గవర్నర్,గిరిజన సలహా మండలి (టి.ఏ.సి) ఆమోదం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతంలో వున్న ఏకలవ్య, ఐసిడిఎస్, కెజిబివి, మెడికల్ కాలేజీతో పాటు విద్యాశాఖల్లో మైదాన ప్రాంతాల వారిని ఏజెన్సీ ప్రాంతంలో నియమించారని గుర్తు చేశారు.ప్రస్తుతంనాన్ షెడ్యూల్ పంచాయితీ కార్యదర్శులను కూడా ఏజెన్సీ ప్రాంతంలో నియమించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రభుత్వాల చర్యలవలన ఆదివాసీలు ఉద్యోగం పొందుతామనే ఆశ, నమ్మకం కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు.1/70 చట్టం ప్రకారం స్థిర నివాసానికి అనుమతులు లేని వారు 2% శాతం మాత్రమే ఉన్న గిరిజనేతరు.అనంతరం పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఏజెన్సీ 7గురు ఎమ్మెల్యే లతో చర్చించి ఆదివాసీ యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బృందంలో ఆదివాసీ నిరుద్యోగ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు తెల్లం రామకృష్ణ, కారం ధారయ్య, సరియం రామ్మోహన్, సోయం చంద్రరావు, దర్మల రమేష్,తెల్లం దుర్గారావు,పోలోజు నాగేశ్వరావు,కారం భాస్కర్, బన్నే వినోద్, కట్టం నాగేశ్వరావు,మడివి దుర్గారావు,కుంజా నవీన్, బంధం అర్జున్, కె కిరణ్, ఈ భూషణం, టి బాబురావు, కె దావీదు, కట్టం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# వి వో ఎ లా నిరసన మూడో రోజుకు చేరింది

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**




జీలుగుమిల్లి మండలంలోని సిఐటియు అనుబంధ సంఘం వెలుగు వివో ఎలా ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం నుండి మూడో రోజు ప్రదర్శనగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడుతూ వివో ఎలా పైన జరుగుతున్న వేధింపులు ఉద్యోగ భద్రత గత ఐదు నెలల నుండి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు . తమ సమస్యలను తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు . తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సందీప్ గౌడ్ వినతి పత్రాన్ని అందించారు. ఇందిరా కాంతి పథకం ఏపీఎం కార్యాలయానికి వెళ్లి ఏపీఎం కి వినతిపత్రాన్ని అందించారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించకపోతే దశ ల వారిగా ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఎలా గౌరవ అధ్యక్షులు ఉడా రమణ, వివో ఎలా సెక్రటరీ వై .వరలక్ష్మి, రాజేశ్వరి, మంగా, లక్ష్మి ,కుమారి, వీరంకి సత్యవతి ,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని అదృశ్యంపై దర్యాప్తు ముమ్మరం

**హోంమంత్రి ఆదేశాలతో రంగంలో దిగిన బృందం**

**ప్రజా భూమి ప్రత్తిపాడు**




కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని పత్తిపాడు లోని మినర్వా కళాశాల నుంచి 17 రోజుల కిందట అదృశ్యమైన ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు ఎస్పీ విక్రాంత్ పాటేల్ కు ఫోన్ చేసి బాలిక ఆచూకీ కనిపెట్టాలని ఆదేశిస్తూ ఎక్స్‌లో ట్విట్ చేశారు అదృశ్యం ఘటనపై ఈ కేసు విషయమైనా జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడనని ప్రత్యక్య బృందాలతో గాలించి బాలిక ఆచూకీ కనిపెట్టాలని ఆదేశించినట్టు హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ఈ విషయంపై బుధవారం బాలిక తల్లిదండ్రులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను వేడుకున్న విషయం విధితమే.ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం డి.ఎస్.పి డి హరిరాజు కొడవలి గ్రామానికి గురువారం వెళ్లి బాలిక తల్లిదండ్రులను కలిసి ధైర్యం చెప్పారు.బాలిక ఆచూకీ తెలుసు కునేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని డీఎస్పీ వారికి చెప్పారు బాలికను త్వరలోనే అప్పగిస్తామని ఆ తల్లిదండ్రులకు పెద్దాపురం డి.ఎస్.పి డి.శ్రీ హరి రాజు ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం ఇచ్చారు. కాగా శుక్రవారం సాయంత్రం ఆ బాలిక ఆచూకీ తెలిసినట్లుగా తెలిసింది.

బోలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో.

# కాకినాడముంపు నివారణకు పరిశీలన చేపట్టిన పీపుల్స్ వరల్డ్ కమీషన్

**కెనాల్ దుస్థితిని పరిశీలిస్తున్న ప్రతినిధి**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



జాతీయరహదారి రెండువైపులా వున్న కాకినాడ సామర్లకోట కెనాల్స్ మార్గాలను పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ జాతీయ సేవా సంస్థ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యాన హైడ్రాలజిస్ట్ మంగళంపల్లి లక్ష్మీనర సింహం డాక్టర్ చిస్టా కిరణ్ జిల్లా కన్వీనర్ ప్రెసింగి ఆదినారాయణ దూసర్లపూడి రమణ రాజు ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. సామర్ల కోట రైల్వే జంక్షన్ నుండి కాకినాడ ఇంద్రపాలెం లాకులు మేడలైన్ వంతెన వరకు పూడుకుపోయిన కెనాల్ దుస్థితిని అధ్యయనం చేశారు. శనివారం నాడు ఇంద్రపాలెం నుండి చీడిగ వంతెన మీదుగా వున్న ఏలేరు కాలువ మేడ లైను వంతెన నుండి బ్రహ్మం గారి మఠం వార్ఫ్ రోడ్ మీదుగా వినాయక సాగర్ ఏటిమోగ ఎర్ర రోడ్ మీదుగా సముద్రానికి కలిసే ఉప్పుటేరు ను కాకినాడ చాప్టర్ ప్రతినిధి బృందం పరిశీలిస్తుందని తెలిపారు. జిల్లాలోని పర్యావరణ పరిరక్షణ ముంపు నివారణ వారసత్వ సంపద గుర్తింపు అంశాలపై కిరణ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాలులో శనివారం ఉదయం సమావేశం జరుగు తుందని పేర్కొన్నారు. దుగ్గన బాబ్జీ మురళీ కృష్ణ ఆకుల ప్రవీణ్ పాల్గొన్నారు.

# పాఠశాలలో భోజనశాల ప్రారంభోత్సవం

**డాజి.కాశిరెడ్డి దాతృత్వం స్ఫూర్తిదాయకం**



**ప్రజాభూమి పోరుమామిళ్ల:**

గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల సౌకర్యార్థం జడ్పీహెచ్ఎస్ ఇ.రామాపురం నందు సుమారు రూ.15లక్షల వ్యయంతో భోజనశాల నిర్మించిన దాత డా.జి.కాశిరెడ్డి దాతృత్వం స్ఫూర్తిదాయకమని ఎంఇవో ఎస్.మస్తాన్ వలి, ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తూ,పదవీవిరమణ చెందిన డా.గొంగళ్ రెడ్డి కాశిరెడ్డి సహకారంతో సుమారు రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశాల ప్రారంభోత్సవాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న మస్తాన్ వలి,రమణారెడ్డిలు మాట్లాడుతూ,వృత్తిరీత్యా ఇతర రాష్ట్రాలలో స్థిరపడినప్పటికీ తాను పుట్టిపెరిగిన ప్రాంతంలో పేద, మధ్యతరగతి ప్రజల పిల్లలు ఉన్నత విద్యావంతులుగా అభివృద్ధి చెందాలన్న ఒక గొప్ప ఆలోచనతో బృహత్తర కార్యక్రమానికి చేయూతనందించిన దాత కాశిరెడ్డి అభినందనీయుడన్నారు. ఇలాంటి వారు రామాపురం ప్రాంతంలో పుట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు.ఈ భోజనశాల నిర్మాణం కారణంగా విద్యార్థులు మట్టినేలపై, చెట్లకింద,వరండాలలో భోజనం చేసే ఇబ్బందులు తొలిగాయన్నారు. ఇలాంటి దాతలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ ప్రాంతాలలోని విద్య,వైద్యం అభివృద్ధికి దాతలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాత డా? జి. కాశిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే తపనతో ఈ కార్యక్రమానికి సహకారం అందించానన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానన్నారు.మాజీ జడ్పీటీసీ సభ్యుడు నందిగారి వెంకటసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ వి.నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ఈ హాల్ విద్యార్థుల భోజనశాలగానే కాకుండా సమావేశ మందిరంగానూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు గానూ ,స్టడీ అవర్స్ నిర్వహించుకొనుటకు ఉపయోగ పడుతుందన్నారు.కన్న తల్లిదండ్రులను కూడా కొంతమంది పట్టించు కోకుండా నడిరోడ్డుమీద పడవేసే ప్రస్తుత పరిస్థితులలో తను పుట్టిన ఊరి అభివృద్ధికి ఇంత గొప్ప తోడ్పాటు అందిస్తున్న దాత కాశిరెడ్డి ఔదార్యం వెలకట్టలేనిదన్నారు.ఇదే స్ఫూర్తితో పాఠశాల ఆటస్థలాన్ని అభివృద్ధి చేసి,విద్యార్థులకు ఉపయోగపడేలా తమ సహకారం అందిస్తామన్నారు.తదనంతరం పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు జి.కాశిరెడ్డి,నందిగారి వెంకటసుబ్బారెడ్డి లను హెచ్ యం,ఉపాధ్యాయులు శాలువా, పూలమాల,మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య,ఎస్ ఎం సీ ఛైర్మన్ సి.తులసి,రిటైర్డ్ డైటీషియన్ నాలి క్రిష్ణారెడ్డి,ఎస్టీయు నాయకులు యు.సుబ్రమణ్యం,వాకాచంద్రశేఖర్,బాలరాజు,బి.సుబ్బారెడ్డి,శేఖర్‌బాబు,సత్యనారాయణ, వి.వి.క్రిష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ప్రసాద్,మూల రామక్రిష్ణారెడ్డి, దాత బంధువులు పల్లె ఓబుల్ రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి,టీచర్ రామక్రిష్ణారెడ్డి, గంగసాని వెంకటరెడ్డి,గొంగ్రెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, సత్యనారాయణ, బ్రహ్మారెడ్డి, రవికుమార్,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దాత జి.కాశిరెడ్డి పాల్గొన్నవారికి, విద్యార్థినీ విద్యార్థులందరికీ తిథిభోజనం ఏర్పాటు చేశారు.

# భక్తిశ్రద్ధలతో గౌరమ్మ వతం

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శుక్రవారం నుండి 16 వ తేదీ శనివారం వరకు గౌరమ్మ వ్రతం మరియు పూజ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా మండలి నిర్వహణలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు ఉభయ దారులు పలుకూరి రాధా, బుధవారపు అనిత, మెంట మల్లేశ్వరి, గుడిగుంట్ల సుజాత, ఈకార్యక్రమంలో అధ్యక్షులు విశ్వనాదుల ప్రసాద్, ఉపాధ్యక్షులు తులసి సుధాకర్, క్యాషియర్ అచ్చుత రామారావు, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, సుబ్బరాజ భక్తులు పాల్గొన్నారు.

# దర్జీపల్లి ఇసుక క్వారీ వద్ద గ్రామస్తులు ఆందోళన

**హిటాచిలతో ఇసుక లోడ్ చేస్తున్న గుత్తేదారుడు**

**అనుమతులు లేకుండా పనులు నిర్వహిస్తే సీజ్ చేస్తాం తాసిల్దార్ రమణమ్మ**

**కూలీలతోనే ఇసుక లోడింగ్ చేయించాలి టిడిపి యువ నాయకుడు రఘురాం రెడ్డి డిమాండ్**

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**





రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీ మేరకు ఇసుక ఉచితంగా అందించాలన్న సంకల్పంతో పేద ప్రజలకు అందేందుకు కృషి చేస్తూ ఉంటే ఎందుకు విరుద్ధంగా ఒంటిమిట్ట సమీపంలోని దర్జీపల్లి క్వారీ వద్ద పెన్నా నది నుంచి ఇసుక హిటాచిలతో ఇసుక లోడ్ చేయడం సరైన పద్ధతి కాదని కూలీలతోనే ఇసుకను లోడ్ చేయించాలని టిడిపి యువ నాయకుడు దున్నుతల రఘురాం రెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం నాడు దర్జీ పల్లి, గొల్లపల్లి, పెన్నా పేరూరు, గ్రామాలకు చెందిన రైతులు కూలీలతో కలిసి రహదారి గుండా ట్రాక్టర్లు వెళ్లకుండా దారికి అడ్డంగా రాతి రోలర్లు అడ్డంపెట్టి నిరసన తెలిపారు ఈ ఘటనపై తాసిల్దార్ రమణమ్మ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ రమణమ్మ: ఇసుక క్వారీ వద్దకు చేరుకుని హిటాచి కి సంబంధించిన అనుమతులను పరిశీలించారు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను లోడింగ్ చేయవద్దని హెచ్చరించి రికార్డులు ఏమన్నా ఉంటే తెమ్మని చెప్పడం జరిగింది అప్పటివరకు ఇసుక లోడింగ్ ఆపివేయాలని అన్నారు కూలీలతో మాత్రమే ఇసుకను లోడ్ చేయించుకోవచ్చని ఆమె అన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు అవగాహన కల్పించాలి

**వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి**

**ప్రజాభూమి పులివెందుల టౌన్**



ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు రైతు సేవ సహాయకులకు సూచించారు శుక్రవారం పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో పులివెందుల వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రం సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబి పంటలకు సంబంధించి వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా 8 పంటలను ప్రధానమంత్రి పసల బీమా యోజన పథకం అమలుకు గుర్తించడం జరిగిందన్నారు ఇందులో ప్రధానంగా వేరుశనగ ,శనగ, నువ్వులు ,పెసలు, ఉద్దులు అదేవిధంగా జొన్న మరియు ప్రొద్దుతిరుగుడు పంటలకు సంబంధించి పంటల బీమా ప్రీమియం డిసెంబర్ నెల 15వ తేదీ లోపల ఆయా పంటలకు ఇన్సూరెన్స్ చేపించుకునే అవకాశం ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రతి రైతు సేవ కేంద్రం సహాయకులు మీ పరిధిలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి ఈ పథకాన్ని సద్వినియం చేసుకునేలాగా కృషి చేయాలన్నారు .అదేవిధంగా వ్యవసాయ సిబ్బంది అందరూ కూడా రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు కావలసిన సమాచారాన్ని సలహాలను అదేవిధంగా తక్కువ పెట్టుబడి మరియు అధిక దిగుబడులు సాధించడానికి రైతులు కావాల్సిన సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ వ్యవసాయ అధికారులు రైతన్న సేవలో ముందుండాలన్నారు .అదేవిధంగా ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు మీ పరిధిలోని రైతులు పండించే పంటలలో చీడపీడలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు,అధిక దిగుబడులు కొరకై పంటల యాజమాన్య పద్ధతులు క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ శనగ మరియు వేరుశనగలుకు విత్తన శుద్ధి తప్పనిసరి అని వాటికి సంబంధించి ట్రైకోడెర్మా , సుడోనూనాస్ లాంటి సిలింద్ర నాశనం మందులను విత్తన శుద్ధి మరియు పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పులివెందుల వ్యవసాయ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ రైతులు కావాల్సిన ఎరువులు ,విత్తనాలు సకాలంలో అందజేసి రైతులు అధిక దిగుబడులు సాధించడానికి కావలసిన సూచనలు , సలహాలు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు రైతన్న సేవలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్లోని మండల వ్యవసాయ అధికారులు రమేష్, నాగలక్ష్మి,, చెన్నారెడ్డి , నవంత్ బాబు, రాజేంద్రప్రసాద్,సునీల్ కుమార్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో శాస్త్రవేత్తలు, జర్మనీ టీం పర్యటన

**ప్రజాభూమి, పులివెందుల**



మండలం లోని ఇ.కొత్తపల్లి గ్రామపంచాయతీలో జర్మనీ నుండి వచ్చిన రెహమాన్,సెల్వినబూరస్ పులివెందుల అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శివరామకృష్ణ, సునీల్, రేష్మ అరటి రైతులను కలిసి ప్రకృతి వ్యవసాయం ఎలా చేస్తున్నారన్నది అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రసాయన రైతులను కూడా అడగగా రసాయన వ్యవసాయం చేయడం వల్ల అధిక పెట్టుబడులు రసాయనాలు విచ్చలవిడిగా వాడడం వలన భూసారాన్ని కోల్పోవడం,భూమి గట్టి పడి పోతుందని రైతులు తెలిపారు దిగుబడిలో పోటీ తత్వం ఎక్కువైపోయి రసాయన వ్యవసాయం చేయడం వల్ల వాతావర ణం,ఆరోగ్య సమస్యలు వస్తున్నాయనిరైతులన్నా రు.ప్రకృతి వ్యవసాయజిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ అరిటిని ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో ఘన,ద్రవ,జీవామృతాలతో పండించుకోవచ్చని అలా చేయడం వల్ల భూమి సారవంతం పై మంచి నాణ్యమైన పంటలు పండించుకోవచ్చని అన్నారు.జర్మనీ వారు అరటి పంటలను మొక్క నుండి కాయలు వేర్లు వాటి యొక్క సాంద్రతను పొలాల ను, రసాయన వ్యవసాయం చేస్తున్న పొలాలను వాటి మధ్య వ్యత్యాసాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు రైతులకు తగు కొన్ని సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగంప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుభాని బీ, సీసీ రామచంద్ర, ప్రవీణ, రవీంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.ద

# అనాధ వృద్ధులను ఆదుకోవాలి

**– ఎస్ఐ. తిరుపాల్ నాయక్**

**ప్రజాభూమి, వేంపల్లె**

ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అనాధ వృద్ధులను ఆదుకోవాలని



వేంపల్లి ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లి సమీపంలోని స్థానిక పాత గండి రోడ్డు నందు గల మదర్ తెరిసా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం తనకు ఆనందాన్ని కలిగించిందని ఎస్ఐ. తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. మనం సంపాదించిన దానిలో కొంతమేర ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మానసిక సంతృప్తిని ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు అల్పాహార భిక్ష ఏర్పాటు

**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయంలో అంగడి నాగ మల్లయ్య కుమారుడు ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర అయ్యప్ప మాల ధరించిన భక్తులకు శుక్రవారం రాత్రి అల్పాహార



భిక్షను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అంగడి నాగేంద్ర మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఏటా అయ్యప్ప స్వామి భక్తులకు బిక్ష ఏర్పా టు చేయడం జరుగుతుందని అందులో భాగంగా అల్పాహార భిక్షను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపా రు.ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భక్తులు ఆయనను ఆయన కుటుంబాన్ని ఆశీర్వదించారు.

## వెలుగొండ ప్రాజెక్టు మరియు జిల్లా చేయడమే తమ కర్తవ్యం

**ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెల్లడి**

**ప్రజాభూమి మార్కాపురం**

పార్టీలకు అతీతంగా అందరి అక్రమ కట్టడాలను తొలగించాం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణం లోని టీడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరె. మీడియాసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు అని అన్నారు. పట్టణ అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం, ప్రజలకు సమస్యలు లేకుండా చూసేందుకే ఎంక్రొచ్మెంట్ చేశామని తెలిపారు. పార్టీలకతీతంగా అందరి అక్రమ కట్టడాలు తొలగించాం అని ఉద్ఘాటించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా అధికారులు చర్యలు చేపట్టారు అ అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటులో భాగం విశాలమైన రోడ్లు అవసరం ఉందని అన్నారు. నిష్పక్షపాతంగా అందరి ఆక్రమణలు అధికారులు తొలగించారు అని కితాబిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని కోట్ల రూపాయలతో ఇంటింటికి సాగర్ వాటర్ సరఫరా చేసేలా త్వరలో టెండర్లు పిలుస్తాం అని అన్నారు. దూపాడు సాగర్ కెనాల్. నుండి మంచినీటి సరఫరాకు సెకండ్ పైప్ లైన్ క ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. పట్టణంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. మెడికల్ కాలేజీ పని ఆగి పోయిందని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే కందుల తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మీడియా సమావేశం లో టీడీపీ నాయకులు కనిగిరి బాల వెంకట రమణ, మొద్దు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో పులివెందులను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెట్టాలి

**వంద రూపాయలతో ఐదు లక్షల ప్రమాద బీమా**

**సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పులివెందులను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి అన్నారు.పులివెందుల పట్ట ణంలోని ఎర్రగుడి పల్లెలో అంబకపల్లె మునయ్య ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదుకు ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా రూ.100 రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం చేసుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించిందన్నారు.రాష్ట్రంలో పులివెం దులను మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా సభ్యత నమోదులు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో కష్టపడితే సులువైన పని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఏపీ పురోగమి స్తుంది అన్నారు. వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 100 రూపాయలు చెల్లించి బీమా తీసుకున్నప్పుడు నుండి ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు.

# మష్రూమ్స్ తయారీపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాభూమి, వేంపల్లె**



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏంట్రా పెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ భాగంగా శుక్రవారం వైవి యూనివర్సిటీ పరిధిలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి గా పనిచేయుచున్న డా. చంద్రమతి శంకర్ మష్రూమ్ కల్టివేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రత్యక్షంగా నేర్పిస్తారని వేంపల్లి డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ బీకాం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు హాజరైనారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏంట్రా ప్రెన్యూషిప్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ప్రత్యేకమైన స్కిల్స్ నేర్పించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఎంట్రా పెన్యూర్ గా ఎదగగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్షంగా మష్రూమ్స్ ఏ విధంగా తయారు చేయాలో ట్రైనింగ్ ఇవ్వడం అయినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రావ్యా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాభూమి, పులివెందుల**

నేడు పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ జేఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పులివెందు ల పట్టణంలో కొన్ని ప్రాంతాలలో చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నందువలన పట్టణం లోని పార్లపల్లి రోడ్డు,పూళంగళ్లు సర్కిల్ సదాశివారెడ్డి హాస్పిటల్, పెద్ద కొండప్ప కాలనీ, దర్గా వీధి ,నగరిగుట్ట మసీద్ తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# నారాయణ,సత్యనారాయణ నేత్ర దానం

**ప్రజాభూమి పులివెందుల టౌన్**



పులివెందుల పట్టణం లోని రంగారెడ్డి వీధి కి చెందిన నారాయణ సత్యనారాయణ (61 సంవత్సరాలు) శుక్రవారం మరణించడం తో ఆయన భార్య పద్మావతి, కుమారుడు సుమన్, కుమార్తె సునంద, కోడలు పుష్ప వల్లి, అల్లుడు రాఘవేంద్ర లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో మృతుని ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం నేత్రాలు మట్టిపాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు పరిమితం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేసి అంధుల కు చూపు ఇచ్చే ఈ బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయం గా అలవరచుకుని అంధ రహిత సమాజం కోసం పాటు పడాలని ఆయన కోరారు.ఈ సందర్బంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు శివప్రసాద్, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# వేంపల్లె లో రోడ్డు పనులు ప్రారంభించండి

**– ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి రోడ్ల దుస్థితి పై సంబంధిత అధికారులతో ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి చర్చించారు. శుక్రవారం పులివెందుల లోని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం లో ఈఈ మాధవీ తో వేంపల్లి లోని రోడ్లు అధ్వానం గురించి మాట్లాడారు. వేంపల్లి లో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు అర్థాంతరంగా నిలిచిపోయిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. ఏడాది కాలంగా వేంపల్లి ప్రజలు భూలోకం లో యమలోకం చూస్తున్నారన్నారు. వేంపల్లి లో ప్రతిరోజూ దుమ్ము తుఫాన్లు వస్తుంటాయని ఎద్దేవా చేశారు.ఈ దుమ్ము, దూలి వల్ల శ్వాసకోశ వ్యాధులు,చర్మ వ్యాధులు,అనేక వ్యాధులతో ప్రజలు సతమత మవుతున్నారు. కడప – వేంపల్లి – పులివెందుల రోడ్డులో వేంపల్లి పంచాయితీ పరిధిలో 3.8 కిలోమీటర్ల పొడవుతో రు 47.08 కోట్లతో 2023 జూన్ లో రోడ్ల విస్తరణ ,డ్రైనేజ్ పనులు మంజూరయ్యాయి. 8.49 కోట్ల పనులు జరిగాయి. వీటికి బిల్లులు రానీ కారణంగా సంబంధిత కాంట్రాక్టర్ పనులు నిలుపుదల చేశాడు.ఇటీవలనే బిల్లులు కూడా వచ్చాయ్.అయినప్పటికి ఆగిపోయిన పనులు పునః ప్రారంభం కాలేదు. అదేవిధంగా వేంపల్లి – రాయ చోటి మార్గంలో రు 1.35 కోట్లతో పనులు మంజూరయ్యాయి.రు 27 లక్షల మేరకు పనులు జరిగాయి. బిల్లులు రానీ కారణంగా కాంట్రాక్టర్ పనులు నిలుపుదల చేశాడు. రోడ్డు పనులు వీలయినంత త్వరగా పూర్తి చేయాలని తులసి రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# సాంస్కృతిక వైభవం సదస్సు విజయవంతం



**ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తాం**
**మంత్రి కందుల దుర్గేష్**
**ప్రజాభూమిప్రతినిది,రాజమహేంద్రవరం**

ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) సంయుక్త ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' శుక్రవారం తో ముగిసింది. సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కాప్స్ ఆధికారులు డాక్టర్ కర్రి రామారెడ్డి, సి.హెచ్.విజయానంద ఆదిత్య, కన్వీనర్లు ఆచార్య కె. శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి జ్యోతిప్రజ్వలన చేసి, నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ, టంగుటూరి ప్రకాశం పంతులు, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయులు నడయాడిన రాజమహేంద్రవరంలో ఇటువంటి సదస్సు నిర్వహించడం సంస్కృతి వైభవాన్ని పెంచేందుకు నాంధీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోస్తా తీరం నాగరికతకు నెలవు అన్నారు. రాష్ట్రంలో ఎన్నో కళారూపాలు ఉన్నాయని వాటిని సినిమా వైపు మాత్రమే కాకుండా స్వీయ అభిలాష తో స్వీకరించి ఆధరించాలన్నారు. తెలుగు వారికి మాత్రమే ఉన్న గొప్ప సాహిత్య రూపం పద్య నాటకం, పౌరాణిక నాటకాలు అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలో నిర్వహించిన నంది నాటకోత్సవాలలో పద్య నాటకాలకు ఎంతో ఆధరణ కనపడిందన్నారు. కేరళాను మించిన అందాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయాన్నారు. తెలుగు భాషా చాలా ప్రాచీనమైన భాషా అని, దానికి లిఖిత పూర్వక ఆధారాలు భద్రపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి ప్రపంచ దేశాలకు తెలియ చెప్పాలన్నారు. సంస్కృతి వైభవం కోసం కృషి చేసే విధంగా మనమంతా ముందడుగు వేయాలని చెప్పారు. రాష్ట్రం నలుమూలల ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి సంస్కృతి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసారు. చరిత్రను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ ను నిర్మించుకోగలమని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో బలంగా నిలబడటానికి నేడు ఉన్న మంచి టీమ్ కృషి చేస్తుందని, వారికి సహకారాన్ని అందిస్తామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు పాటుపడతామని చెప్పారు. కోటిలింగాల కొట్టుకొని పోకపోతే రాజమహేంద్రవరం మరో కాశీ అయ్యేదని, కానీ వీరేశలింగం వంటి సంఘ సంస్కర్త దేశాన్ని చైతన్య పరిచారని ఆరుద్ర వ్రాసిన వేదంలా ఘోషించే గోదావరి పాటలో విషయాలను తెలియజేస్తూ నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థులు ప్రదర్శించిన వేదంలా ఘోషించే గోదావరి నృత్య ప్రదర్శన మన సంస్కృతికి నిదర్శనం అని ప్రశంసించారు. మంత్రులు కందుల దుర్గేష్, నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. విశ్వవిద్యాలయానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేసారు.వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షిస్తూ మంచి మార్గంలో చక్కని వాతావరణంలో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవి తరాలకు అందించే విధంగా చక్కని కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. విశ్వవిద్యాలయానికి సహాయ సహకారాలు అందిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు తెలియజేసే విధంగా చక్కని కార్యక్రమం నిర్వహించిన నిర్వహకులను అభినందించారు.సి.హెచ్.విజయానంద ఆదిత్య మాట్లాడుతూ డబ్బుతో కొనలేనిది సంస్కృతి అని అన్నారు. సంస్కృతి ఆసక్తి గల నాయకులు కందుల దుర్గేష్ అని కొనియాడారు. కాప్స్ తరపున భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కర్రి రామారెడ్డి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ అధ్యాపక పోస్టులు మంజూరు చేయడం తద్వారా నాక్ గ్రేడ్ లో మంచి స్థానాన్ని సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. కాప్స్ సెక్రటరీ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి తరపున రూ. 2 లక్షల మంజూరు చేసి సదస్సును విజయవంతం చేయడంలో మంత్రి కందుల దుర్గేష్ ఎంతో సహకరించారని తెలిపారు.కన్వీనర్లు ఆచార్య కె. శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి రెండు రోజుల సదస్సులో సమర్పించిన వివిధ పరిశోధన పత్రాల అధ్యాయణాలను, సదస్సు ఉద్దేశాలను తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' కు సహకరించిన నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి ముందు కూచిపూడి డిప్లొమా విద్యార్థులు ప్రదర్శిన వేదంలా ఘోషించే గోదావరి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కాప్స్ వారి "ఆంధ్రప్రదేశ్ దిగ్దర్శనం" అనే పుస్తకాన్ని, వీసీ వై. శ్రీనివాసరావు రూపొందించిన "జియలాజికల్ మ్యాప్" ను, ఆంధ్ర శక్తి వారి "ఈట్ టూ ఫీడ్" పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పెండ్యాల, తిపర్రు , పందలపర్రు, వంగల పూడి రీచేస్ అందుబాటులో ఉన్నాయి

**ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకునేందుకు అందుబాటులో ఉంచాము ..ఆఫ్ లైన్ లో ట్రాక్టర్ల ద్వారా వొచ్చి తీసుకొని వెళ్ళ వచ్చు**
**త్రవ్వకాలు ప్రారంభించనీ బోట్స్ మ్యాన్ సొసైటి ల అనుమతులు రద్దు చేయాలి ..అధిక మొత్తం డిమాండ్ చేసే వారికి షో కాజ్ జారీకి ఆదేశం**
**- కలక్టర్ పి ప్రశాంతి**
**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటులో ఉంచేందుకు డీసిల్టేషన్ పాయింట్స్, ఓపెన్ రిచ్ లని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, వాటిని పూర్తిస్థాయిలో పనిచేసేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షులు నిర్వహించగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇసుక ను అందుబాటులో ఉండేలా 119 మంది బోట్స్ మాన్ సొసైటీలకు అనుమతులను ఇవ్వడం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటివరకు సుమారు 30 సొసైటి లు కార్యకలాపాలు నిర్వహించడంపై కలెక్టర్ ఆసహనం వ్యక్తం చేశారు. అనుమతిలించిన ప్రతి ఒక్క సొసైటీ క్షేత్రస్థాయిలో త్రవ్వకాలు చేపట్టాలన్నారు. శనివారం రీచ్ లు వారీగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ఆయా రీచులకు కేటాయించిన బోట్స్ మాన్ సొసైటీల తో మాట్లాడడం జరుగుతుందని పేర్కొన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటి లకి ఇచ్చిన వర్క్ ఆర్డర్ కు అనుగుణంగా పనులు చేపట్టడం జరగాలన్నారు. జిల్లాలో 13 ఒపెన్ రిచ్ లలో ఆరు మాత్రమే పని చెయ్యడం ఏమిటి? మిగతా వాటి పరిస్థితి పై ప్రశ్నించారు.ప్రజలకి పెండ్యాల , తీపర్రు , పందల పర్రు, వంగలపూడి ఒపెన్ రిచ్ లను అందుబాటులో ఉన్నాయనీ, వినియోగదారులు నిరభ్యంతరంగా తగిన ఆధారాలతో ట్రాక్టర్ ద్వారా వొచ్చి ఉచితంగా ఇసుకను తీసుకొని వెళ్ళలని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ నిలవ ఉంచినా, అధికారికంగా తరలించినా, ఏదైనా బోట్స్ మ్యాన్ సొసైటి లు అధిక మొత్తం డిమాండ్ చేసినా అటువంటి వారికి షో కాజ్ నోటీసు ఇవ్వాలని ఆర్డీవో లని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ , ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఎడి మైన్స్ డి. ఫణి భూషణ్ రెడ్డి, డిటిఓ - ఆర్ సురేష్ , జిల్లా భూగర్భ జల అధికారి వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాజేసిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**
**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**

చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో సుమారు రూ. వంద కోట్లు విలువ చేసే స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు భూమి దోపిడీకి తెర లేపడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.బ్యాంకు పేటలో ఉన్న సత్తి గోపాలకృష్ణారెడ్డికు చెందిన స్థలంలో గృహ నిర్మాణ పేరుతో ఈ స్థలానికి బదులు శ్రీవిద్య కాలనీలో స్థలాన్ని ఇచ్చే విధంగా అక్కడ స్థలాన్ని తీసుకోవడంతో పాటు మున్సిపాలిటీకి అందజేయవలసిన స్థలాన్ని ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కబ్జా చేయడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలో బ్యాంకు పేట, శ్రీవిద్య కాలనీ ఎమ్మెల్యే కొండబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సుమారు రూ. 100 కోట్లు విలువ చేసే స్థలాన్ని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కాజేసారని, వారంపూడి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరేలా బ్యాంకుపేటలో ఉన్న సత్తి గోపాలకృష్ణ రెడ్డి పేరు మీద ఉన్న స్థలంలో పేదలకు గృహాలు నిర్మాణం పేరుతో సత్తి గోపాలకృష్ణారెడ్డికి చెందిన రాగంపేట స్థలానికి బదులు శ్రీవిద్య కాలనీలో తలం ఇచ్చే విధంగా జీవో తీసుకువచ్చి విలువైన ప్రభుత్వ భూమిని కాజేసి దోచుకోవడం జరిగిందని, రాగంపేటలో ఉన్న స్థలంలో గృహాలు నిర్మించకుండా నేటికీ ప్రభుత్వానికి అందచేయకుండా ఆట స్థలాలుగా మార్చి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో కాజేసిన చేసిన శ్రీవిద్య కాలనీ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందగా, రాగంపేట ప్రాంతం మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, పేద ప్రజలకు ఇళ్ళు కట్టే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, బంగారు సూర్యావతి సత్యనారాయణ, పొంగా బుజ్జి, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, ఆమన్ జైన్, రిక్కా లక్ష్మి, కోదూరి పెద్ద, రెడ్డనం సత్తిబాబు, పందిరి బాబీ, అమలకంటి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాను అరికడదాం

**సంక్షేమ బోర్డు పథకాలు అమలుకే పోరాడుదాం**
**11తేది న జరిగే కలెక్టరేట్ కార్యాలయం వద్దకు భవన నిర్మాణ కార్మికులు తరలిరండి**
**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపు......**
**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 11న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక వీరకమల్ థియేటర్ వద్ద శుక్రవారం సాయంత్రం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సూరిబాబు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేసారు . దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు ప్రధానమైన ప్రకృతిలో సహజంగా దొరికే ముడి సరుకు న ఇసుక అని, ఈ ఇసుక పూర్తిస్థాయిలో గత ఐదు మాసాలుగా అందుబాటు లో లేదని, ఇసుక లేని కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పూర్తిగా ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని, నిర్మాణాలు ఎక్కడెక్కడికే నిలిచిపోవడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో భవన నిర్మాణ కార్మికులు సతమతమవుతున్నారని ఆయన అన్నారు. మరోపక్క ప్రభుత్వం ఇసుకపై నూతన పాలసీ విధానం తీసుకొచ్చిన ఆ విధానం అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ఇసుకపై అధికారుల పర్యవేక్షణ కరువైందని, అధికార పార్టీకి చెందిన వారే ఇసుకను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇసుక నిల్వ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే ఇసుక సరఫరా చేయాలని, ఇసుక పై అన్ని రాయితీలు ఎత్తివేయాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును యధావిధిగా పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మంజూరు చేస్తున్న పథకాలన్నీ ఆంధ్ర రాష్ట్రంలో కూడా భవన నిర్మాణ కార్మికులకు వర్తింప చేయాలని ఆయన అన్నారు

# ముక్కొల్లులో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో గ్యాప్ పొలం బడి

**పంట కోత ప్రయోగంపై రైతులకు అవగాహన**
**ప్రజాభూమి,కిర్లంపూడి**



కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యాప్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు.గ్యాప్ పొలంబడిలో భాగంగా గ్రామంలో 30 మంది రైతులతో 25 ఎకరాలలో తక్కువ ఖర్చుతో అధిక ఆరోగ్యవంతమైన దిగుబడులు సాధించే విధంగా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దానిలో భాగంగా రైతు సాగు పద్ధతి మరియు పొలంబడి పద్ధతిలో వ్యత్యాసాన్ని ప్రయోగాత్మకంగా రైతులకు తెలిసే విధంగా పంట కోత ప్రయోగం నిర్వహించడం జరుగుతున్నది.దీనిలో భాగంగా పొలంబడి పద్ధతిలో రసాయన ఎరువులు మరియు పురుగు మందులు కాకుండా ఘనజీవామృతం, జీవామృతం,తూటాకు కషాయం,అజోల్ల వంటి సేంద్రీయ పద్ధతులను పాటించి పండించిన పొలం నందు శుక్రవారం పంటకోత ప్రయోగం నిర్వహించిగా సాధన సన్న రకం పొలంలో 27 బస్తాల వరకు దిగుబడి వస్తుందని పండి కోత ప్రయోగం ద్వారా ప్రయోగాత్మకంగా రైతులకు చేసి చూపించుట జరిగింది. ఈ కార్యక్రమంలోని ఏఈఓ ఆకుల సురేష్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాఠంశెట్టి హరికృష్ణ,కక్కల శ్రీను, వెంకటేష్,మరియు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది శివ శ్రీనివాస్,అమృతవల్లి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్యామల సెంటర్ లో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలి




**మున్సిపల్ కమీషనర్ కేతన్ గార్గ్ కు సిపిఎం నాయకులు వినతి**
**ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం**

రాజమండ్రి శ్యామల సెంటర్ లో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలలి, చిన్న వర్షానికే ముంపు బారిన పడుతున్న పరిస్థితి ని మార్పుచేసే చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ కేతన్ గార్గ్ కు సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్ లు సమస్యను కమిషనర్ దృష్టికి డ్రైనేజి, ముంపు సమస్యను వివరించారు.రాజమహేంద్రవరం నగరం ముఖ ద్వారంగా ఉన్న శ్యామల సెంటర్ లో చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుపై రెండు అడుగులు ఎత్తులో నీరు నిలబడి పోతుంది. నగర ప్రజానికం, నగరానికి మార్కెట్ కు వచ్చిన వర్తకులు, కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని తెలిపారు. వర్షం నీరు నిలబడకుండా, ముంపు నివారణ చర్యలు తీసుకోవాలి. రోడ్డుకు రెండు వైపులా పెద్ద డ్రైనేజీలు ఉన్నప్పటికీ అవి 90%. శిల్ట్ తో నిండిపోయి ఉన్నాయి. వర్షం కురిసిన నీరు విటిగుండా ప్రవహించడానికి వీలు లేక పోవడంతో మొత్తం రోడ్డు పైనే నిలిచి ఉండిపోతున్నాయి. డ్రైనేజిలో ఉన్న చెత్త బయటకు వచ్చి రోడ్డు పై చేరడంతో తీవ్రమైన దుర్గంధం, చెత్త మయం అవుతున్నాయి. డ్రైనేజిలో శిల్ట్ తియ్యడానికి ఏర్పాటు చేసిన స్లాబులు పగిలిపోయి ప్రమాదకరమైన స్థితికి ఉన్నయి. విటికి తక్షణమే ఐరన్ మాన్ హెూల్ ఏర్పాటు చేసి, అవసరం లేని బాగాలను పూర్తిగా మూసి వెయ్యాలని కొరుతున్నాము. ఇన్నిసుపేట అర్బన్ బ్యాంకు ఎదురుగా అసంపూర్తంగా వదిలేసిన రోడ్డు వేయ్యలని కోరారు. కమిషనర్ స్పందింస్తూ డ్రైనేజి లలో పూడిక తీయిస్తామని అన్నారు.

# అక్రమ ఇసుక రవాణా నివారించేందుకు దాడులు కొనసాగుతాయి..

**రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ హెచ్చరిక**
**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**



అక్రమ ఇసుక రవాణా నివారించేందుకు దాడులు కొనసాగించడం జరుగుతుందని రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కోటి లింగాల రేవు ప్రాంతంలో అనధికార డంప్ ను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్ , ,ఏడీ మైన్స్ మరియు త్రి టౌన్ సీఐ లు టౌన్ వారు సాధారణ తనిఖీల్లో సుమారు మధ్యాహ్నం 2.30 గంటలకు కోటిలింగాల పేట సాండ్ పాయింట్ దగ్గరలో ఎటువంటి అనుమతులు లేని సుమారు రెండు లారీల ఇసుకను మరియు జెసిబి లను గుర్తుంచడం జరిగింది. ఈ క్రమంలో సదరు ఇసుక ను సీజ్ చేయవలసినదిగా రెవిన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. సదరు వాహనాలను సీజ్ చెయ్యాడం తో పాటు, కేసు నమోదు చేయవలసిందిగా త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి సూచనలు జారీ చేసినట్లు ఆర్డీవో తెలిపారు. ఇసుక అక్రమ నిలవ ఉంచిన ప్రాంత స్థల యజమానులకు కూడా నోటీసులు జారీ చెయ్యడం జరుగుతుందని ఆర్డీవో కృష్ణ నాయక్ పేర్కొన్నారు.ఈ సమయంలో జిల్లా మైన్స్ అధికారి డి ఫణి కుమార్ రెడ్డి, త్రి టౌన్ ఎస్ ఐ లు ఉన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన చిలుకూరి,ఉమ్మిడి

**ప్రజాభూమి,ప్రత్తిపాడు**



పెద్దాపురంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్,జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకటరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ వారిని పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ నాలుగు మండలాల బిజెపి అధ్యక్షులు పాల్గొన్నారు.

# రిచ్ పాయింట్స్ వద్ద ఖచ్చితంగా క్యూ లైన్ పాటించాలి

**50 శాతం ఆన్లైన్, 50 శాతం ఆఫ్ లైన్ లో సరఫరా చేపట్టాలి**
**- కలెక్టర్ పి ప్రశాంతి**
**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**



రిచ్ ల వద్ద 50 శాతం చొప్పున ఆన్లైన్ ఆఫ్ లైన్ లో ఇసుకను వినియోగదారులకి అందుబాటులో ఉంచాలని, ఆమేరకు సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శుక్రవారము మధ్యాహ్నం కోటిలింగాల రీచ్ వద్ద ఇసుక బుకింగ్, సరఫరా విధానం ను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లాలో మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, తదితరులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక రిచ్ స్థాయి ని బట్టి రోజుకు కనీసం వెయ్య నుంచీ రెండు వేల మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకాలు చేపట్టి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇసుక డీసిల్టేషన్ రిచ్ , ఓపెన్ రిచ్ ల ద్వారా కనీసం 30 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకి, మైన్స్ అధికారులకి స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు.రిచ్ పాయింట్స్ వద్ద ఇసుక బుకింగ్ విధానం, సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించినా అటువంటి వారి విషయంలో ఉపేక్షించేది లేదని కలెక్టరు పి ప్రశాంతి హెచ్చరించారు. ఇసుక పాయింట్స్ వద్ద క్యూ లైన్స్ పాటించాలని, రిచ్ ఇంచార్జులకి స్పష్టమైన మార్గదర్శకాల ను ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని తూ ఛ పాటించండి అని పేర్కొన్నారు. ఇప్పటికే బోట్స్ మ్యాన్ సొసైటి లకి రిచ్ లను కేటాయించామని, వారు ఆమేరకు త్రవ్వకాల నిర్వహించాలని, లేని ఎడల వారికీ ఇచ్చిన అనుమతులు రద్దు చేయాల్సి ఉంటుందన్నారు.ఈ తనిఖీ సందర్భంలో పాయింట్స్ వద్ద రికార్డులను పరిశీలించడం జరిగింది. డేటా వివరాలు నమోదు, ట్రక్కు షీట్, జీపీఎస్ ట్రాకింగ్ సాఫ్ట్వేర్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరు వెంట ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీఉప ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు**
**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**

స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసిందన్నారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 19 వ తారీఖున నామినేషన్లు పరిశీలన ఉంటుందని, 21 వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. డిశంబరు 5 న పోలింగ్, పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిశంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఈనెల 11వ తేదీ నుండి 18 వ తేదీ వరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ కి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని ఆయన తెలిపారు.ఉమ్మడి తూర్పుగోదావరి - పశ్చిమగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఈనెల ఆరవ తేదీ చివరి తేదీ అని, ఈనెల ఆరో తేదీ వరకు నమోదు చేసుకున్న వారి జాబితా ఈనెల 23 వ తేదీన ప్రచురించే డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో వారి పేర్లు ఉంటాయని తెలిపారు. ఈ నెల 23 వ డ్రాప్ పబ్లికేషన్ లో పేరు లేని వారు ఈనెల 23 నుండి వచ్చే నెల 9 వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవచ్చుని వారి పేర్లు డిసెంబర్ 30 వ తేదీన ప్రచురించే ఫైనల్ పబ్లికేషన్ లో ఉంటాయని తెలిపారు. నవంబర్ ఒకటో తేదీ కి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ పూర్తి చేసిన వారు గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చుని 15 సంవత్సరాల స్టడీ కంప్లీట్ చేసి ఉండాలని ఆయన తెలిపారు. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటివరకు 2,34,152 మంది ఓటర్లు నమోదు అయ్యారని ఆయన తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోరల్ రోల్ 2025 కింద అక్టోబర్ 29వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని అప్పటికి జిల్లాలో 16 లక్షల 35 వేల 30 మంది ఓటర్లుగా నమోదు అయ్యారని, అందులో 8,04,834 మంది పురుషులు, 8,30,002 మంది మహిళలు, 190 మంది ఇతరులు ఉన్నారని ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా తమ ఓటు హక్కును నమోదు చేసు కునేందుకు స్పెషల్ క్యాంపెయిన్ తేది లలోగా ఈ నెల 9 ,10, 23 ,24 తేదీలలో ప్రత్యేక ఓటర్ల నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని బి ఎల్ ఓ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉంటారని అర్హులు తమ సమీప పోలింగ్ కేంద్రాల్లో బి ఎల్ ఓ వద్ద ఓటు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యంతరాలు డిసెంబర్ 24 వ తేదీన పరిశీలించి జనవరి 2025 సంవత్సరం 6 తేది న ఓటర్ల జాబితా ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# లా అండ్ ఆర్డర్ ని వైసీపీ దిగజార్చింది

**మంత్రి కొలుసు పార్థసారథి,**

**ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ**



లా అండ్ ఆర్డర్ ని నీచ స్థితిని దిగజార్చింది వైసీపీ ప్రభుత్వమే అని సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ " జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మట్లాడుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. జీవితకాలం వైసీపీకి జగన్ అధ్యక్షుడిగా ఉండాలని తీర్మానం చేయించుకున్నారు. కాని ప్రజాస్వామ్యంలో అది సాధ్యం కాదని ఎలక్షన్ కమిషన్ చెప్పింది. రాష్ట్రంలో వైసీపీ కొంత మంది పోలీసులను ఉపయోగించుకొని చేసిన అరాచకాలను దేశ ప్రజలందరూ చూశారు. వైసీపీ అరాచకాలను ప్రశ్నిస్తున్నారని ఒక ఎంపీని అతిక్రూరంగా హింసించారు. ఇలాంటి ఘటన దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. జగన్ పాదయాత్రకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదు. కాని లోకేష్ పాదయాత్రకు జగన్ అడ్డంకులు సృష్టించారు. వైసీపీ సోషల్ మీడియా నీచమైన పోస్టింగులు పెడుతోంది. సొంత తల్లి, చెల్లిపై కూడా వైసీపీ సోషల్ మీడియా నిచంగా మాట్లాడుతుంటే కనీసం వారిపై చర్యలు కూడా తీసుకోలేదు. ఆయన పార్టీ నాయకులు ప్రతిపక్ష సభ్యులను బూతులు తిడుతుంటే కనీసం ఖండించకుండా ప్రోత్సహించారు. జోగి రమేష్ అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు గారి ఇంటిపై దాడికి వెళితే చర్యలు తీసుకోపోగా మెచ్చుకున్నారు. వైసీపీ హయాంలో దౌర్జన్యాలు చేశారు. బీసీలపై 300, ఎస్సీలపై 192, ఎస్టీలపై 58, మైనార్టీలపై 11, మహిళలపై 2027, టీడీపీ కార్యకర్తలపై 2005 కేసులు, ఎన్నికల కోడ్ సమయంలో 13 హత్యలు చేశారు. అసలు వైసీపీ ప్రభుత్వంలో నోటీసులు ఇచ్చి చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా గాని చర్యలు తీసుకున్నారా ? సైకోలుగా అరాచకవాదులుగా వ్యవహరిస్తున్న వైసీపీ సోషల్ మీడియా వారిపై చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన 150 మంది టీడీపీ కార్యకర్తలపై, సోషల్ మీడియా వారిపై 100 కేసులు పెట్టి కనీసం మంచినీరు ఇవ్వకుండా హింసించారు. 70, 80 సంవత్సరాలు ఉన్న వారిని కూడా చిత్రహింసలు పెట్టారు. వైసీపీ హయాంలో ప్రతిపక్ష నాయకులను హింసించడానికి సీఐడీని ఉపయోగించుకున్నారు తప్ప ప్రజలకు మేలు చేయడానికి ఉపయోగించలేదు. కుటుంబ సభ్యులపై నీచంగా మాట్లాడితే ఖండిస్తారా లేదా ? అనేది జగన్ సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వంలో కక్షపూరిత రాజకీయాలు గాని, కక్షసాధింపులు గాని ఉండవు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తోంది. " అని సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

## వాలంటీర్లపై అవగాహన లేని పవన్‌క్యాణ్

**అందుకే అర్థం లేని విమర్శలు, మాటలు.. వాలంటీర్ల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేశాం**
**ఒక మంత్రికి ఆ శాఖ బాధ్యతలు అప్పగించాం..వారి నియామకాలపైనా స్పష్టమైన ఆదేశాలు**
**వాలంటీర్ల సేవలను చులకన చేసి మాట్లాడొద్దు..వాలంటీర్లు అందించిన సేవలకు వెల కట్టలేం**
**ఎన్నికల్లో వాలంటీర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..తక్షణమే వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి**
**వారి గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచాలి..వారిపై చేసిన చౌకబారు వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి**

**మాజీ ఎమ్మెల్యే సుధాకరబాబు**

**ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:**

రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ లేకుండా చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైయస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆక్షేపించారు. వాలంటీర్లను కొనసాగిస్తామని, వారికి ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయకుండా, తప్పించుకునే కుట్రలో భాగంగానే వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి వ్యవస్థ లేదని, అలా గత ప్రభుత్వం వారిని మోసం చేసిందని, దాని వల్ల వాలంటీర్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చెప్పడాన్ని సుధాకర్‌బాబు తీవ్రంగా ఖండించారు. పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఇంటి గడప వద్దే అందించడం కోసం ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించిన వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, అందుకోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయడమే కాకుండా, ఆ శాఖ బాధ్యతను ఒక మంత్రికి అప్పగించిందని వెల్లడించారు. అలాగే వాలంటీర్ల నియామకంపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందంటూ.. సంబంధిత ఆదేశాల (జీఓలు) వివరాలు చదివారు. కావాలంటే పవన్, ఆ జీఓలు తెప్పించుకుని చూడాలని హితవు చెప్పారు.అంత పక్కాగా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేస్తే, దానిపై పవన్ వెటకారంగా మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే దుయ్యబట్టారు. ఇప్పుడు కూడా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి ఆ శాఖను కేటాయించిన అంశాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థపై నాడు విపక్ష టీడీపీకి కానీ, జనసేన పార్టీకి కానీ సదభిప్రాయం లేదన్న సుధాకర్‌బాబు.. అప్పుడు వాలంటీర్లను ఉద్దేశించి చంద్రబాబు, పవన్‌కళ్యాణ చేసిన వ్యాఖ్యలు, విమర్శలు గుర్తు చేశారు. కోవిడ్ బాధితులను వారి కుటుంబసభ్యులే పట్టించుకోకపోతే వాలంటీర్లు ప్రాణాలకు తెగించి, వారికి సేవలందించారని, అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పవన్‌కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని కోరారు. ఎన్నికల్లో వాలంటీర్లకు కూటమి ఇచ్చిన హామీలు గుర్తు చేసిన ఆయన, వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లకు ఏ హామీ ఇవ్వలేదని ఇప్పుడు కూటమి నేతలు అంటే.. తిరుమల శ్రీవారిపై ప్రమాణం చేయాలని సుధాకర్‌బాబు సవాల్ చేశారు.

## బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ ఎస్‌జీటీ ఉచిత శిక్షణ

**- ఈ నెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలి.**
**- బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు**

**ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ**

డీఎస్సీ-ఎస్‌జీటీ పరీక్షకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎన్‌టీఆర్ జిల్లా ఏపీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా పొందిన దరఖాస్తుకు బయోడేటాబీ కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, టీసీ, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలు, టెట్ మార్కుల జెరాక్సు కాపీలను సమర్పించాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్షకు మించకూడదన్నారు. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపికచేసి 60 రోజులపాటు ఉచితశిక్షణతో పాటు స్టైపెండ్, స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. ఏదైనా సందేహం ఉంటే విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్‌ను సంప్రదించాలని కె.శ్రీనివాసరావు సూచించారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

**- బాల్య వివాహం నుంచి 15 ఏళ్ల అమ్మాయిని కాపాడిన ఐసీడీఎస్ సిబ్బంది**
**- జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి.**

**ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ**

ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎన్‌టీఆర్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి.హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధానికి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని.. విజయవాడ రూరల్, అంబాపురానికి చెందిన 15 ఏళ్ల ఓ అమ్మాయిని కడప జిల్లాకు చెందిన 34 ఏళ్ల ఓ వ్యక్తితో శుక్రవారం వివాహం చేసేందుకు ప్రయత్నించగా అక్కడి ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారని.. సమాచారాన్ని ఇక్కడి అధికారులకు తెలియజేయగా, తండ్రి, బంధువులతో మాట్లాడి అమ్మాయిని తీసుకొచ్చి సీడబ్ల్యూసీ బెంచ్ ముందు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. షార్ట్ స్టే హోం కింద అమ్మాయికి ప్రజ్వల హోంలో ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. అమ్మాయి తల్లి ఎనిమిది నెలల క్రితమే చనిపోయారని, తండ్రి మద్యానికి బానిస అయినట్లు తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసేందుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఉమాదేవి హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల తలెత్తే పరిణామాలు, చట్టపర చర్యలు తదితరాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## ఎన్ని కుట్రలు పన్నినా గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల వంద శాతం గెలుపు ఖాయం

**మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ**

ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని ఎత్తుగడలు వేసినా గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల వంద శాతం గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ...ఫిబ్రవరి నెలాఖరులోగానీ, మార్చి మొదటి వారంలోగానీ కృష్ణ, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ తన అభ్యర్థుల్ని పెట్టం, విరమించుకుంటున్నాం అని వైసీపీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎక్కడా విఘాతం కలగడంలేదు, కలగదు.వైసీపీ గెలవకపోయినా.. టీడీపీ అభ్యర్థులు గెలవడానికి వీలులేదని జగన్ ఆలోచన.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎత్తులు పారలేదు. దొంగ ఓట్లు చేర్చినప్పటికి టీడీపీ మద్దతుతో పోటీ చేసిన గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవి లు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. ఈ గెలుపును జీర్ణించుకోలేక సజ్జల రామకృష్ణ మా ఓటర్లు వేరని ఏదేదో మాట్లాడాడు. ఈ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలందరూ ఉన్నారు. కలేజా, ధైర్యం, దమ్ముంటే, మీలో నిజంగా మానవత్వమే ఉంటే అబద్దాలాడొద్దు. కుట్రలు చేయొద్దు. నిజంగా ఎందుకు పోటీ చేయడంలేదో చెప్పే ధైర్యం, దమ్ము లేదు. ఎన్ని కుట్రలు చేసినా 2023 మార్చిలో మీరు అధికారులను అడ్డం పెట్టుకున్నారు. పోలీసులు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికలు జరిపినా మేం గెలిచాం. ఎన్నికలు నిర్వహించేది టీడీపీ అనడం జగన్ అవివేకం.చంద్రబాబు నాయుడు నాయకత్వాన ఈ ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. చంద్రబాబు ఆల్ రెడీ టీసీఎస్ ని విశాఖపట్నానికి తీసుకొచ్చి 10 వేల ఉద్యోగాలు ఇప్పించబోతున్నారని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ వివరించారు.

# జగన్ తల్లి, చెల్లిలపై వల్గర్ గా పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డిని జగన్ వెనకేసుకురావడమా?

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

**ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ**



జగన్ తల్లి, చెల్లిలపై వల్గర్ గా పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డి అనే సోషల్ మీడియా యాక్టివిస్ట్ అత్యంత అమాయకుడు, అతని కోసం ఎంతమంది లాయర్లనైనా పెడతానని జగన్ అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ... వర్రా రవీంద్రా రెడ్డి జగన్ తల్లి, చెల్లి లపై పెట్టిన పోస్టులను ఒక్కొక్కటిగా చదువుతూ జగన్ పై పలు ప్రశ్నలు సంధించారు. జగన్ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై నీతిబాహ్యమైన వ్యాఖ్యలు చేసిన వర్రా రవీంద్రారెడ్డిని జగన్ వెనకేసుకరావడం సిగ్గుచేటు. వర్రా రవీంద్రరెడ్డి మంచివాడు అని జగన్ అంటే నేను జగన్ ఇంటిముందు నిలబడి సెల్యూట్ చేయడానికి సిద్దంగా ఉన్నాను. జగన్ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై వర్రా రవీంద్ర రెడ్డి పెట్టిన పోస్టులు అత్యంత అసభ్యకరంగా, జుగుప్సాకరంగా ఉన్నాయి. ఆ పోస్టులు షర్మిల గనుక చూస్తే కత్తితో నిన్ను పొడవనా? నేను పొడచుకోనా? అని జగన్ పైకి వస్తుందనడంలో సందేహం లేదు. ఇంతటి జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కాపాడడానికి జగన్ కు మనస్సెలా ఒప్పింది?. పాత్రికేయ సమావేశంలో జగన్ వర్రా రవీంద్రను మంచివాడని అనడంతో సిగ్గుకే సిగ్గనిపించేలా ఉంది. జగన్ తల్లి, చెల్లిపై పెట్టిన పోస్టులపై జగన్ కు రక్తం ఉడికి ఉంటుందనుకునేరు.. కానీ అలా జరగలేదు. ఎవరికో పుట్టిన షర్మిలను జగన్ తన సొంత చెల్లిలా చూసుకున్నాడు అని వర్రా రవీంద్ర రెడ్డి పోస్టు పెడితే జగన్ ఈ విధంగా స్పందించడం చెల్లి పట్ల ఆయనకున్న అభిప్రాయం తెలుస్తోంది. జగన్ గతంలో దుర్మార్గం, దురాలోచనలతో ఎదుటివారిని మానసికంగా హింసించి శునకానందం పొందేవారు. ఆ దురాలోచనే జగన్ తల్లిని, చెల్లిని తాకాయి. అసభ్యకర పోస్టులు పెట్టినవారిని కాపాడడం కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి జగన్ వార్ రూమ్ పెట్టడం దుర్మార్గం. తల్లిని, చెల్లిని దూషిస్తే ఊరుకునేవారిలో జగన్ ప్రథముడని తెలుస్తోంది. రాష్ట్ర పోలీసులు జగన్ పాలనకి అలవాటు పడ్డారు. వారు పద్ధతి మార్చుకోవాలి. డాక్టర్ సుధాకర్ ను నడి రోడ్డుపై ఈడ్చి వేధించి ఆ డాక్టర్ మృతికి కారణమైంది వైసీపీ ప్రభుత్వమే. ఈ విషయం జగమెరిగిన సత్యం. 16 ఏళ్ల దళిత మహిళను ఐదుగురు దుండగులు పోలీసు స్టేషన్ వెనుక గదిలో అత్యాచారం చేసి పోలీసు స్టేషన్ ముందు పడేస్తే జగన్ కు ప్రజాస్వామ్యం అప్పుడు గుర్తుకు రాలేదా? గతంలో జగన్ అండ్ టీమ్ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లను, చివరకు మమ్మల్ని కూడా తిట్టారు, వారి వారి కుటుంబాలను కూడా నిందించారు అయినా సహించి వదిలేశాం. జగన్ తల్లి, చెల్లిల గురించి బూతు పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డిని అరెస్టు చేయాలో? వద్దో జగనే చెప్పాలి. ఈ విషయం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. వైసీపీ హయాంలో ఉగాండాలో ఉన్న ఒక కొడుకు.. సోషల్ మీడియాలో కదిరి ఎమ్మెల్యే ఓబుల్ రెడ్డి పనితీరును ప్రశ్నిస్తూ పోస్టు పెడితే.. 70 ఏళ్ల వయసున్న వాళ్ల నాన్న అయిన వృద్ధుడిని పోలీసులు అరెస్టు చేసి హింసించారు. అప్పుడు జగన్ కు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? జగన్ కుటుంబసభ్యులైన తల్లి, చెల్లిల గురించి వర్రా రవీంద్ర పెట్టిన పోస్టులు చూసి ఇతరులకే జుగుప్సకలిగిస్తుంటే.. జగన్ మాత్రం మౌనం వహించడంలో మర్మమేమిటి? తెలియాలి. పత్రికల్లో రాయడానికి, చదవడాకి కూడా ఇబ్బందికరంగా ఉండే పదాలు ఆ పోస్టుల్లో రాశారు. జగన్ కు ఓడిపోతేగానీ చట్టాలు, ప్రజాస్వామ్యం గురించి గుర్తుకు రావా? జగన్ ఆలోచనలు ఇతరులను మానసికంగా హింసించి, ఇబ్బంది పెట్టే విధంగా ఉంటున్నాయి. శునకానందం, రాక్షసానందం పొందడం జగన్ కు అలవాటు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేస్తే అప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వేచ్ఛ, పౌరసత్వం ఇవన్నీ ఇప్పుడు గుర్తుకొచ్చాయా? పోలీసు సంస్థని జగన్ జేబు సంస్థగా వాడుకున్నారు. అల్లాడించారు. అవినాష్ కాన్వాయ్ లో దొంగ కార్లు ఉన్నా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పరిపాలనలో చట్టాలను ఉల్లంఘించొద్దని పోలీసు సోదరులు ను కోరుతున్నాను. తిరుపతి ఎస్పీ సుబ్బారావును జగన్ చులకన చేసి మాట్లాడారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ ని అలా మాట్లాడొచ్చా? పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్, ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏం చేస్తోంది? ఎందుకు అతనిపై కేసు రిజిష్టర్ చేయలేదు? చట్టానికి ఎవరూ అతీతులు కారు కావున జగన్ పై కేసు రిజిష్టర్ చేయాలి. జగన్ హయాంలో చట్టబద్ధంగా నడిచే చంద్రబాబుపైనే 20 కేసులు నమోదు చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. తప్పు చేసిన పోలీసులు సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని జగన్ సొల్లు మాటలు ఎవరికీ తెలియనివి కావు. న్యాయస్థానాలు జగన్ ని ఎందుకు ఇంత స్వేచ్ఛగా వదిలేశాయో అర్థం కావడంలేదు. 12 ఏళ్ల పాటు కేర్టుకు హాజరు కాకపోయినా జగన్ ని ఎందుకు కోర్టులు క్షమిస్తున్నాయో అర్థం కాకుండా ఉంది. Why courts allowed to free move ఈ లిటికేషన్ ఏంటో తెలియడంలేదు. జై చంద్రబాబు అన్నందుకు టీడీపీ అభిమాని పీక కోసేశారు. అప్పుడు జగన్ కు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గుర్తుకు రాలేదు. జగన్ మానసిక స్థితి గురించి ఏమనుకోవాలో.. వైసీపీ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య చెప్పారు.

# మీదే కదా ఉన్మాదుల కర్మాగారం?

**టీడీపీ సోషల్ మీడియా పోస్టుల సంగతేమిటి?..అప్పటి సీఎంపై టీడీపీ ప్రతినిధి అన్న మాటలకు ఏం చెబుతారు?**
**జగన్‌గారిని సైకో అని నిందించడం నేరం కాదా?..నారా లోకేశ్ ట్వీట్లలో ఇష్టానుసారం తిట్టొచ్చా?**
**వైయస్సార్ కుటుంబంపై ఎల్లో మీడియాలో రోజూ అసత్యాలు..ఇవన్నీ వాస్తవాలు కావా? మరి టీడీపీది సన్మార్గుల కర్మాగారమా?**
**మాజీ మంత్రులు రోజా, రజనిపై అసభ్యకర పోస్టులు ..నారా లోకేశ్ డబ్బులిచ్చి చేయిస్తున్నారని అనుమానం**
**అధికార పార్టీవి అంతులేని అరాచకాలు. అనైతిక చర్యలు..అయినా పట్టని పోలీసులు. మా పార్టీపైనే కేసులు, అరెస్టులు**



**ప్రైవేటు కేసులతో పోలీసుల అరాచకాలు ఎదుర్కొంటాం..కూటమి అక్రమాలపై న్యాయస్థానాల్లో పోరాడతాం**

**మాజీ మంత్రిఅంబటి రాంబాబు**

**ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:**

సీఎం చంద్రబాబు ఎన్ని పన్నాగాలు పన్నినా, లోకేశ్ ఎన్ని రకాలుగా బెదిరించినా, కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ శ్రేణులపై ఎన్ని రకాలుగా దాడులు చేసినా సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళ్తామని, వైయస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. అయిదు నెలల్లోనే అన్ని రంగాల్లో విఫలమైన ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోవడం లేదని.. ఈ నేపథ్యంతో తమను ప్రశ్నించే గొంతు ఉండకూడదన్న లక్ష్యంతో, తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేయడంతో పాటు, అన్యాయంగా అరెస్ట్ చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులపై న్యాయస్థానాల్లో పోరాడతామని ప్రకటించారు.వైయస్సార్‌సీపీది ఉన్మాదుల కర్మాగారమైతే టీడీపీది సన్మార్గుల కర్మాగారమా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు. టీడీపీ అధికార సోషల్ మీడియా ఖాతాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్, ఆయన సతీమణి వైఎస్ భారతి, వైఎస్సార్ కుటుంబంపై రాసిన జుగుప్సాకరమైన పోస్టులు, అసభ్యకరమైన ఎడిటింగ్‌లను చూపించిన ఆయన, వాటిపై సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, మంత్రి నారా లోకేష్‌తో పాటు, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రాత్రివేళల్లో ఆత్మలతో మాట్లాడతాడంటూ ఆంధ్రజ్యోతి, ఈనాడులో రాసిన కథనాలను, వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి, అప్పటి ఎంపీ రఘురామకృష్ణంరాజుల అసభ్య పదజాలంతో పాటు, ఏబీఎన్ తదితర ఎల్లో మీడియా న్యూస్ ఛానళ్లలో వ్యాఖ్యలు, విమర్శలు.. సోషల్ మీడియాలో ఉన్మాదుల పోస్టులను ఈ సందర్భంగా అంబటి రాంబాబు మీడియాకు చూపారు. జగన్‌గారి మాదిరిగా క్యారెక్టర్లను సృష్టించి ఎగతాళి చేయడం, మాజీ మంత్రి రోజాపై వ్యక్తిగతంగా చేసిన విమర్శలు, తప్పుడు ప్రచార ఫొటోలను కూడా మీడియాకు ప్రదర్శించిన అంబటి, మంత్రి నారా లోకేశ్ వారందరికీ డబ్బులిచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఘర్షణ అనే అకౌంట్ నుంచి వెంగళరావు అనే వ్యక్తి తన మీద, తన కుమార్తెల మీద చేసిన దారుణమైన పోస్టులను చూపించిన అంబటి రాంబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ మహిళా నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజనిపై సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన కార్యకర్తలు చేసిన ట్రోలింగ్ పై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్య లేదని చెప్పారు. స్వాతి చౌదరి అనే యువతి లండన్ నుంచి స్వాతి రెడ్డి పేరుతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి అత్యంత నీచంగా తమ అధినేత జగన్‌తో పాటు, పార్టీ నాయకులపై ఇష్టానుసారం పోస్టులు పెట్టి, వీడియోలు చేస్తే ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.సోషల్ మీడియా వేధింపులకు ఎవరూ అతీతులు కాదనే విషయం పవన్ కళ్యాన్ తెలుసుకోవాలన్న అంబటి, ఎవరైనా ఖండించాల్సిందేనని పేర్కొంటూ తమ కుటుంబాలపై అసభ్య ప్రచారం చేసిన కూటమి కార్యకర్తలపై నిష్పాక్షకంగా చర్యలు తీసుకునే దమ్ముందా? అని పవన్‌ను ప్రశ్నించారు. పవన్ కుటుంబంపై పోస్టులు పెట్టిన వారిని కూడా శిక్షించాల్సిందేనని చెబుతూ, 2019 ఎన్నికలకు ముందు పవన్ అన్న మాటలు గుర్తు చేశారు.'తనపై, తన తల్లిపై నారా లోకేశ్, ఏబీఎన్ రాధాకృష్ణ అభ్యంతరకంగా పోస్టులు పెట్టించారని' చెబుతూ ఎల్లో మీడియాను బహిష్కరించాలని పిలుపునిచ్చిన పవన్, తిరిగి చంద్రబాబుతో జత కట్టి, ఆయన్నే గెలిపించాలని ఎందుకు పోరాటం చేశారని అంబటి ప్రశ్నించారు. ఆఖరుకి చంద్రబాబు సైతం, అప్పటి సీఎం జగన్‌ను ఉద్దేశించి సైకో పోవాలి.. సైకిల్ రావాలంటూ ప్రచారం చేయడాన్ని సమర్థించుకుంటారా అని ప్రశ్నించారు. ప్రెస్‌మీట్‌లలో సైతం ఆ పార్టీ అధికార ప్రతినిధులతో దారుణంగా తిట్టించారని, అందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అమ్మకు నిల్లు.. నాన్నకు ఫుల్లు అన్న పోస్టులను కూడా తప్పు పడుతూ ఈ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్, కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులపై ఫిర్యాదు చేయడానికి డీజీపీ అపాయింట్‌మెంట్ కోరామన్న అంబటి, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటే సరే.. లేదంటే న్యాయస్థానాల్లో పోరాడతామని వెల్లడించారు. డీజీపీ సరిగా స్పందించకపోతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఇప్పటికే హైకోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కంప్లైంట్‌లపై న్యాయస్థానం వేగంగా స్పందించిందన్న అంబటి, పోలీసులు ఇదే విధంగా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని తెలిపారు. న్యాయబద్ధంగా ప్రభుత్వ అవినీతిని, దౌర్జన్యాలను ఎదుర్కొంటామని అంబటి రాంబాబు వివరించారు.

# హెబియస్ కార్పస్ పిటిషన్లపై హైకోర్టు ఆదేశాలు

**పోలీసుల తప్పులన్నీ బయటకు వస్తాయి..పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు అండ**
**వారికి పూర్తిగా తోడుగా నిలబడతాం..అవసరమైతే డీజీపీని సుప్రీంకోర్టుకు లాగుతాం**
**వైయస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి**

**ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:**

వైయస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమంగా కేసులు, అరెస్టులకు సంబంధించి దాఖలు చేసిన పలు హెబియస్ కార్పస్ పిటిషన్లపై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి వెల్లడించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సీసీ ఫుటేజ్‌ను (ఈనెల 4నుంచి 8వ తేదీ వరకు) స్థానిక మెజిస్ట్రేట్‌కు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిందని ఆయన తెలిపారు. దీని వల్ల పోలీసుల తప్పులన్నీ బయటకు వస్తాయని చెప్పారు.తమను ప్రశ్నించే గొంతు ఉండకూడదన్న లక్ష్యంతో, ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ, వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేయిస్తోందని పార్టీ లీగల్ సెల్ ్యఅధ్యక్షుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం గుడ్డిగా కేసులు నమోదు చేయిస్తోందన్న ఆయన.. ఉదాహరణగా ఒక కేస్‌ను ప్రస్తావించారు. తుళ్లూరు మండలం బోరుపాలెంకు చెందిన శ్రీనుపై కేసు పెట్టిన పోలీసులు విచారణకు పిలిచారని, కానీ అతను ఏడాదిన్నర క్రితమే చనిపోయారని చెప్పారు. సోషల్ మీడియాలో వైఎస్సార్‌సీపీ అని కనిపిస్తే చాలు కేసులు పెడుతున్నారని, విచారణకు హాజరు కావాలంటూ గుడ్డిగా నోటీసులు ఇస్తున్నారని, అలా మరో 15 వేల మందిని బజారుకీడ్చి వారి కుటుంబాలను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని మనోహర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులన్నింటికీ ఎప్పటికైనా డీజీపీనే బ్యాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.తమ హెబియస్ కార్పస్ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసిందన్న వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు, ఆరోజు పోలీసులు చేసిన అన్ని తప్పులు బయటికి వస్తాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం డీజీపీపై ఒత్తిడి తీసుకొచ్చి ఇదంతా పోలీసుల ద్వారా చేస్తోంది కాబట్టి, అవసరమైతే డీజీపీని సుప్రీంకోర్టుకు లాగుతామని హెచ్చరించారు. పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు తాము పూర్తి అండగా ఉంటామని, కాపాడుకుంటామని మనోహర్‌రెడ్డి వివరించారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చేది గోరంత – ప్రజలతో లాక్కునేది కొండంత.....

**రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**ప్రజాభూమి,తాడిపత్రి**



ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చేది గోరంతయని – ప్రజలతో లాక్కునేది కొండంతగా ఉందని, మట్టి ముంత ప్రజలకు ఇచ్చి – వెండి చెంబు ప్రజలతో లాకున్నట్టు రాష్ట్రంలో కూటమి పాలనా తీరు సాగుతుందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక రోడ్లు భవనాల అతిధి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది గోరంత కాగా ప్రజలనుండి లాక్కున్నది కొండంతయని ధ్వజమెత్తారు.ఉచిత గ్యాస్ పథకం క్రింద ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్నది, ఏడాదికి రూ 2684 కోట్లు కాగా, కరెంటు సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల నుండి ముక్కు,చెవులు పిండి లాక్కుంటున్నది రూ 6,073 కోట్లుయని తెలిపారు.ఇంతటితో ఆగకుండా త్వరలో సర్దుబాటు చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం మరొకసారి రూ 11,826 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపబోతోందన్నారు.ఉచిత గ్యాస్ పథకం కూడా పాక్షికంగానే అమలవుతోందన్నారు.ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీలు హామీ ఇచ్చాయని,రాష్ట్రంలో 180 లక్షల కుటుంబాలు ఉన్నాయనీ,రాష్ట్రంలో 154 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని.కానీ 108 లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తోందన్నారు.సూపర్ 6 పథకాలలో చాలా మటుకు అమలు కావడం లేదన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు.నిరుద్యోగ భృతి అతీగతీ లేదన్నారు.తల్లికి వందనం నిల్ – తండ్రికి ఇంధనం ఫుల్ అన్నట్లుందన్నారు.అన్నదాత సుఖీభవ పథకం – అన్న దాత దుఃఖీభవ పథకంగా తయారయిందన్నారు.మండలానికి 4 మద్యం షాపులు, 40 బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయిందన్నారు.ఉచిత ఇసుక పాలసీ పథకం ఉత్తుత్తి పథకంగా తయారయిందన్నారు.మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి ఇంటికీ ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు సరఫరా ఖచ్చితంగా చేయాలన్నారు.కరెంటు సర్దుబాటు చార్జీలు ఉపసంహరించాలన్నారు.సూపర్ 6 హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.బెల్టు షాపులు అరికట్టాలన్నారు.ప్రజలకు సరసమైన ధరకు ఇసుకను అందుబాటులోకి తేవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని నర్రెడ్డి తులసిరెడ్డి, డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ధరణి రాగిపాటి నజీర్ అహమ్మద్, అసెంబ్లి సమన్వయకర్త గుజ్జల నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, నరసింహా రెడ్డి, అమర్, ఉత్తన్న, రాజు, రమణ పాల్గొన్నారు.

# నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 9 10వ తేదీలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని 253 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ ,యువకులు కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేందుకు ఫారం–6 అందజేయాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా ఓటరు జాబితాలో పేరు ఉండి మరణించిన వ్యక్తులను తొలగించేందుకు ఫారం–7, ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉండి సవరణల కోసం, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరో పోలింగ్ కేంద్రానికి పేరు మార్చుకునేందుకు ఫారం–8 అందచేయాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని హిందూపురం అర్బన్, రూరల్, చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈఆర్వో, ఏ ఈ ఆర్ ఓ ల పర్యవేక్షణలో ఈ ప్రత్యేక శిబిరం జరుగుతుందన్నారు. దీనికి తోడు ఈ నెల 23, 24వ తేదీలలో కూడా ఈ ప్రత్యేక శిబిరం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని యువతీ, యువకులు, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**లేపాక్షి మండల తహసీల్దార్ సౌజన్య లక్ష్మి.**

**ప్రజా భూమి, లేపాక్షి**

లేపాక్షి మండలంలో ఈనెల 9, 10, 23, 24 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం పిలుపుమేరకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ ఈనెల 9 ,10 ,23, 24 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ నమోదుకు ఫారం 6, మరణించిన వారి ఓటును తొలగించేందుకు ఫారం ఏడు, ఇప్పటికే ఓటరు గా నమోదు చేసుకున్న వారి పేర్ల సవరణకు లేదా నియోజకవర్గంలో ఒక పోలింగ్ బూత్ నుండి మరో పోలింగ్ బూత్ ఓటును మార్చుకునేందుకు ఫారం ఎనిమిదిని నింపి సంబంధిత అధికారులకు అందజేయాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు.

# 23న నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు

**లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.**

**ప్రజాభూమి ,లేపాక్షి**

మండల పరిధిలోని నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఈనెల 23న నిర్వహించనున్నట్లు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న చెరువుల సంఘాలకు ఎన్నికల నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. మండలంలో 14 చిన్న, పెద్ద చెరువులు ఉన్నాయని తహసిల్దార్ తెలిపారు. మండల పరిధిలోని చోళ సముద్రం, క ల్లూరు, విభూదిపల్లి, మైదుగోళం, ఓబులాపురం, తిమ్మగానిపల్లి, ఉప్పరపల్లి, కొండూరు, పులమతి, సిరివరం మానేంపల్లి, కంచి సముద్రం చిన్న చెరువు, పెద్ద చెరువు, లేపాక్షి చిన్న చెరువు, పెద్ద చెరువులకు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా చెరువులకు సంబంధించిన ముసాయిదా రైతుల జాబితాను సంబంధిత పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఆయకట్టు రైతులు ఆ ముసాయిదా జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే సంబంధిత విఆర్వో దృష్టికి గాని, తహసిల్దార్ దృష్టికి గాని తీసుకురావాలని తాసిల్దార్ కోరారు.

# నాణ్యమైన సిసి రహదారులు నిర్మించండి

**–గుత్తేదారులకు సూచించిన ఎంపీడీవో విజయలక్ష్మి**

**ప్రజాభూమి, రాప్తాడు**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సిసి రహదారులు నాణ్యమైన రహదారులు నిర్మించాలని గుత్తేదారులకు ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు . శు క్రవారం మండల పరిధిలోని మరూరు గ్రామంలో నిర్మిస్తున్న సిసి రహదారులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నాణ్యమైన సిసి రహదారి నిమ్మిస్తున్నదని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉన్న అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు . పంచాయతీ సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు . వీఆర్వో రవి సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**– తపాలా శాఖ సూపరింటెండెంట్ విజయ్ కుమార్**

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**



నూతనంగా ఐపిపిబి ఖాతాలను తెరిచేందుకు ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తపాలా శాఖ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ విషయాలపై శుక్రవారం తపాలా శాఖ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తన ఛాంబర్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. తపాలా శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సచివాలయాల్లో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఐపిపిబీ నూతన ఖాతాలను తెరవడం జరుగుతుందన్నారు. ఆధార్ లింకేజింగ్ సులభతరం చేయడానికి ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో వార్డు సచివాలయ స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి నూతన ఖాతాలను తెరవడం, ఇప్పటికే ఉన్న ఖాతాలకు ఆధార్ లింకేజ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 472 తపాలా కార్యాలయాల పరిధిలో 2.4 లక్షల ఖాతాలను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టిడిపి సభ్యత్వంతో ఎన్నో ప్రయోజనాలు

**–ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర**

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర , జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప పేర్కొన్నారు. శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రూ.100 చెల్లించి తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువులకు ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. సభ్యత్వ నమోదులో పార్టీ అమలు చేస్తున్న విధానాలతో అనేక మంది ఆకర్షితులై స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లా లక్ష్మి కుమార్, చంద్రమోహన్ యాదవ్, మంచాల మా రుతీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓ గా పదోన్నతి పొందిన విశ్వేశ్వరి

**ప్రజాభూమి, పుట్లూరు.**



పుట్లూరు మండలంలో విలేజ్ ఆర్టికల్చర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న విశ్వేశ్వరి ఏ ఈ ఓ గా పదోన్నతి పొందారు. పుట్లూరు మండలంలోని బాలాపురం పంచాయతీ పరిధిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న విశ్వేశ్వరి పదోన్నతి పొందడంతో తోటి సచివాలయ ఉద్యోగులుఆమెను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగినది.

## ముదిగుబ్బ ఏఈఓ గా మనోహర్ నాయక్ బాధ్యతలు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని గుడ్డంపల్లితండా గ్రామానికి చెందిన మనోహర్ నాయక్ ముదిగుబ్బ మండల అగ్రికల్చర్ ఏఈఓ గా శుక్రవారం కదిరి ఏడి సత్యనారాయణ వద్ద బాధ్యతలు స్వీకరించారు. మనోహర్ నాయక్ 2019 నుండి 2023 వరకు మండలంలోని మంగళమడక సచివాలయం నందు అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేసి అనంతరం డిప్యూటేషన్ పై దొరిగల్లు సచివాలయంలో నేటి వరకు విధులు నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంతో ముదిగుబ్బ బాధ్యతలు స్వీకరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనరసింహులు తెలిపారు. దీంతో సచివాలయంలోని సహోద్యోగులు, Network పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్లు, పలుగ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తపరుస్తూ అభినందించారు.

## 14న ముదిరెడ్డిపల్లి లో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**–భక్తిశ్రద్ధలతో ఊరేగింపు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 14వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. దేవాలయ పునర్నిర్మాణం లో భాగంగా స్వామివారి పంచలోహ విగ్రహాలను ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఇందులో భాగంగా శుక్రవారం ముద్దిరెడ్డిపల్లి భక్తులు భజనలు చేస్తూ ఉత్సాహంగా విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, డీసీ ఆంజనేయులు, పల్లా లక్ష్మి కుమార్, పివి మంజునాథ్, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించండి

**–తాసిల్దార్ విజయకుమారి**

**ప్రజాభూమి, రాప్తాడు**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 9 ,10 తేదీలలో ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని బిఎల్వోలు రెవెన్యూ అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని తాసిల్దార్ విజయ్ కుమార్ సూచించారు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బందికి ,బిఎల్ఓ లకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి ఎల్ వో లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్ద రెండు రోజులు పాటు విధులు సక్రమంగా నిర్వహించాలని 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొనిలా చూడాలని అన్నారు విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కరుణాకర్ , రెవెన్యూ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమంలో అగ్రగామి ఎస్ఎఫ్ఐ

**–సభ్యత్వంతో ఉద్యమంలో భాగస్వాములు కావాలి**

**–సభ్యత్వ నమోదులో జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి**

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**



కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తూ విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ అగ్రగామిగా నిలచిందని జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలయేసు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్యారంగ వ వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా రాజీ లేని పోరాటాలను చేస్తున్న ఘనత ఎస్ఎఫ్ఐ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సమ స్యలపై పోరాటాలను చేశామన్నారు. దీంతో పాటు విద్యను ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమవుతున్న ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. అందుకోసమే ప్రతి విద్యార్థి ఎస్ఎఫ్ ఐలో సభ్యత్వం తీసుకుని విద్యా ర్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆఫ్రిద్, హుస్సేన్, మహేష్, హసేన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలు అందించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

**ప్రజాభూమి, అనంతపురము**



పేద ప్రజలకు వైద్య సేవలు అందించేలా వైద్యులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్దనున్న ఐఎంఈ హాల్ లో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ పెడికాన్ 2024 వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం ఐఎంఏ ఆఫీస్ బేరర్స్ యొక్క అంకితభావం, పట్టుదల తనకెంతో నచ్చిందన్నారు. ఇటీవల ప్రైవేట్ మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. గత 12 సంవత్సరాలుగా ఇది కార్యరూపం దాల్చకపోవడం తనను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఈ చట్టం కింద డాక్టర్లను తీసుకోవడం జరిగిందని, వారు నిర్ణయాత్మకమైన అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చన్నారు. ప్రైవేట్ వ్యక్తులు భూములను కొనుగోలు చేసి ఆసుపత్రులను నిర్మించుకోవచ్చునని, అయితే అందుకు తగ్గ నిబంధనలను పాటించాల్సి ఉంటుందన్నారు. ఇది ఒక మంచి వ్యవస్థ అని, ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే వైద్యులు సమతుల్యతను పాటించాలన్నారు. మీ అందరితో కలిసి పని చేసే అవకాశం తనకు కలగడం, స్వతహాగా తాను డాక్టర్ ని అని, బెంగళూరు మెడికల్ కాలేజీలో వైద్య పట్టాను పొందానని అన్నారు. వైద్య వృత్తి నా మొదటి ఇల్లుగా భావిస్తానని, అందులోకి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నానన్నారు. నేను ఏ స్థాయిలో ఉన్నప్పటికీ వైద్య సేవలు అందించడమే నా తొలి ప్రాధాన్యతగా భావిస్తానన్నారు. సివిల్ సర్వీస్ పరీక్షల్లో నా తొలి ప్రయత్నంలోనే అత్యధిక స్కోరు సాధించడానికి మెడికల్ సైన్స్ ఎంతో దోహదపడిందన్నారు. వైద్యులంతా ఈ వృత్తిని ఒక బాధ్యతగా తీసుకొని సేవలందించాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి సెమినార్లు వైద్యులకు ఎంత ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి సాంకేతిక సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా జరగడం ఎంతో శుభ సూచకమన్నారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారని, అయితే పట్టణాల్లోనే కాకుండా జిల్లాల్లో మారుమూల ప్రాంతాల్లో సైతం ఐఎంఏలో పనిచేస్తున్న డాక్టర్లు ఆ సేవలను అందించేలా చొరవ చూపాలన్నారు. ఈ వృత్తిలోని సీనియర్ వైద్యుల సలహాలు, అనుభవాలు జూనియర్ డాక్టర్లు తెలుసుకోవడం ఎంతో అవసరమే కాకుండా అవి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాకు ప్రథమపౌరుడైన నేను వైద్య సేవల కోసం బెంగళూరులాంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోని ఆ సేవలు పొందగలిగేలా ఉండాలని భావిస్తానన్నారు. అంతే కాకుండా జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతంలోనైనా ప్రజలకు వైద్య సేవలు అందించేలా డాక్టర్లు కృషి చేయాలన్నారు. వైద్యవృత్తిని ఆర్థికపరంగానే కాకుండా పేద ప్రజలకు వైద్య సేవలు అందించేలా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలా పేదలకు సేవలందించినప్పుడు వారికి ఆత్మ తృప్తే కాకుండా ఎంతో కీర్తి ప్రతిష్టలు కూడా లభిస్తుందన్నారు. అలాగే ఈ సెమినార్లో పాల్గొంటున్న వైద్యులు జిల్లాలో ఉండే పర్యాటక ప్రాంతాలను, ఇక్కడి ప్రాంత రుచులను కూడా ఆస్వాదించాల్సిందిగా కలెక్టర్ వారికి విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ వర్క్ షాప్ ను డాక్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అక్కడే నిర్వహించిన తేనేటి విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.కేఎస్ఎస్.వెంకటేశ్వరరావు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా. అనిల్ కుమార్, స్టేట్ సెక్రటరీ డా.ఏఎస్.కిరీటి, జిజిహెచ్ పీడియాట్రిక్ హెచ్వోడి డా.ఎం.రవి కుమార్, ఆర్గనైజింగ్ చైర్పర్సన్ పి.శ్రీకాంత్ రెడ్డి, బెంగళూరు మదర్ హుడ్ హాస్పిటల్ న్యూయోనెటల్ డాక్టర్ ప్రతాప్ చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా.డి.పవన్ కుమార్, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. మాణిక్యరావు, అడిషనల్ డీఎంహెచ్వో సుజాత, డాక్టర్లు, సీనియర్ నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసుల్లో ఎన్పీసీఐ యాక్టివేషన్ కు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు

**అనంతపురం పోస్టల్ సూపరింటెండెంట్ గుంపస్వామి**

**ప్రజాభూమి, అనంతపురము**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో ఐపిపిబి ఖాతాలు మరియు ఎన్పీసీఐ యాక్టివేషన్ కోసం ఈ నెల 15వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు అనంతపురం పోస్టల్ సూపరింటెండెంట్ గుంపస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ సామాజిక ప్రయోజనాలు పొందేందుకు లబ్ధిదారులు బ్యాంకు, తపాలా శాఖ ఖాతాలకు ఎన్పీసీఐ లింకును యాక్టివేషన్ చేయించుకోవాలన్నారు. చాలామంది లబ్ధిదారులు ఎన్పీసీఐ ద్వారా ఆధార్ అనుసంధానం చేసుకోకపోవడం వల్ల వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, కావున ప్రజలందరూ నీ దగ్గరలోని తపాలా కార్యాలయంకు వెళ్లి మీ మీ ఖాతాకు ఎన్పీసీఐ లింక్ చేయించుకోవాలని, ఖాతా లేనివారు తపలా కార్యాలయంలో ఖాతా తెరిస్తే మూడు రోజులలో ఎన్పీసీఐ యాక్టివేషన్ జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇంటి నిర్మాణ అవసరమై ఇసుక తెచ్చుకోనేందుకు వెళ్లిన నలుగురు ఏలేరు వాగులో గల్లంతు...

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన నలుగురు అడ్డతీగల మండలం తిమ్మాపురం వద్ద ఏలేరు వాగు లో గల్లంతయ్యారు. ఇంటి నిర్మాణంనకు అవసరమగు ఇసుక కోసం వెళ్లిన అయిదుగురు ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఇసుక తీసేందుకు ఏలేరు వాగులోకి వెళ్లగా ప్రమాదవశాత్తూ నీటి ప్రవాహం నకు వాగులో కొట్టుకొని పోయారు.ఒకరు అతి కష్టం మీద సురక్షితంగా బయట పడగా, నలుగురు గల్లంతు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ , రంపచోడరం నియోజక వర్గ ఎమ్మెల్యేమిరియాల శిరీషా దేవి తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు, ఘటనకు గల కారణాలు స్టానికులను,అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఘటనా స్థలంలో బాధిత కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పారు.మృత దేహాలను వీలైనంత త్వరగా వెదికి తీయాలని అవసరం అయితే గజ ఈతగాళ్లు సంఖ్య పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారికీ భరోసా ఇచ్చారు .

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh,
Editor :A.RAMAMOHANRED-DY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677